విశాలాంధ్ర

ప్రకాశం
బాపట్ల

సోమవారం 01 సెప్టెంబర్ 2025 | 8 పేజీలు

తాగునీటి పథకాలకు
మహర్దశ

విశాలాంధ్ర – సంతమాగులూరు :

ఎట్టకేలకు సంతమాగులూరు మండల ప్రజల దాహార్తి తీరనుంది. రాష్ట్ర విద్యుత్ శాఖ మంత్రి గొట్టిపాటి రవికుమార్ చొరవతో కూటమి ప్రభుత్వం జల్ జీవన్ మిషన్ ద్వారా తాగునీటి పథకాలకు రూ.14.52కోట్ల నిధులు విడుదల చేసింది. ఈమేరకు గ్రామీణ నీటి సరఫరా విభాగం అధికారులు వివరాలను వెల్లడించారు. ఆ నిధులను సంతమాగులూరు మండలంలోని 16 గ్రామ పంచాయతీలకు కేటాయించినట్లు పేర్కొన్నారు. ఇటీవల సంతమాగులూరు ఏఎంసీ ఛైర్మన్ తేలప్రోలు రమేష్, మండల టీడీపీ నేతలు చేవూరి వాసురెడ్డి, దుద్దేల చిన్న గాలెయ్య ఆధ్వర్యంలో కొబ్బరికాయలు కొట్టి పనులకు శ్రీకారం చుట్టారు.

- పంచాయతీల వారీగా నిధులు కేటాయింపు ఎంతంటే..

గ్రామాల వారీగా మంచినీటి పథకాలకు కేటాయించిన నిధుల వివరాలు ఇలా ఉన్నాయి. అడవిపాలేనికి రూ.25.10 లక్షలు, బండివారిపాలెం రూ.15లక్షలు ఏల్చూరు-1లో రూ.87.90 లక్షలు, ఏల్చూరు-2 నందు రూ.95.60 లక్షలు విడుదల చేశారు. అలాగే గురిజేపల్లికి రూ.33.70 లక్షలు, కామేపల్లిలో రూ.43.30లక్షలు మంజూరు చేయడం మిగతా 2 లో ...

- మంత్రి గొట్టిపాటి రవికుమార్ చొరవ
- జల్ జీవన్ మిషన్ ద్వారా రూ.14.52 కోట్ల నిధులు విడుదల
- మూడు గ్రామాల్లో నూతన పైపులైన్, మరమ్మతు పనులు
- తీరనున్న మండల ప్రజల దాహార్తి సమస్య
- ఇటీవల తాగునీటి ఎద్దడిపై 'విశాలాంధ్ర'లోనూ కథనం ప్రచురణ
- ఫలించిన సీపీఐ, ప్రజా సంఘాల పోరాటాలు

మత్స్యకారులను ప్రభుత్వం ఆదుకోవాలి

విశాలాంధ్ర – రేపల్లె :

గత 40 రోజులుగా కృష్ణానది పెనుమూడి ప్రాంతంలో వరదలు రావడంతో జాలర్లు తమ బోట్లను ఒడ్డుకు చేర్చుకుని వేరే పని చేతగాక కుటుంబ సభ్యులతో సహా ఖాళీగా ఉంటున్నామని ఈ వరుస వరదలతో కుటుంబ పోషణ కూడా కష్టంగా మారుతోందని మత్స్యకారులు ఆవేదన వ్యక్తం చేశారు. ఖాళీగా ఉంటున్న ఈ సమయంలో తమ చేపల వలల మరమ్మతులు చేసుకుంటున్నామని మత్స్యకారులు పీత నాంచారయ్య, పీత శ్రీనివాసరావు తెలిపారు. పాలకులు, సంబంధిత అధికారులు మా గురించి పట్టించుకోలేదని, వేట లేని సమయంలో మత్స్యకారులను ప్రభుత్వం ఆదుకోవాల్సిన తరుణంలో బాధ్యతగా వచ్చి ఆదుకునే పాలకులే కనుమరుగయ్యారని జాలర్లు కోరుతున్నారు. వరదలు తగ్గుముఖం పట్టే వరకు కనీస ఆహారం, నిత్యవసరాలు కప్పుకోవటానికి కంబళ్ళు, దోమ తెరలు అందజేయాలని ప్రభుత్వాన్ని కోరుతున్నారు.

విలేకర్లు నైతిక విలువలతో పనిచేస్తే తగిన గుర్తింపు

మార్కాపురం ఎమ్మెల్యే కందుల నారాయణరెడ్డి

విశాలాంధ్ర-మార్కాపురం : విలేకర్లు నైతిక విలువలతో పనిచేస్తేనే తగిన గుర్తింపు వస్తుందని మార్కాపురం ఎమ్మెల్యే కందుల నారాయణరెడ్డి అన్నారు. స్థానిక ప్రెస్‌కబ్లో సీఆర్ మీడియా అకాడమి, ఆంధ్రప్రదేశ్, ఏపీయూడబ్ల్యూజే సంయుక్త అధ్వర్యంలో జిల్లాలోని విలేకరులకు జరుగుతున్న పునశ్చరణ తరగతులు ముగిసాయి. ఆదివారం సాయంత్రం జరిగిన ముగింపు సభకు ముఖ్య అతిధిగా హాజరైన ఎమ్మెల్యే కందుల నారాయణరెడ్డి మాట్లాడుతూ సమాజంలోని సమస్యల పరిష్కారానికి మీడియా చొరవ ఎంతో అవసరం అన్నారు. ఖచ్చితత్వంతో కూడిన కథనాలను ప్రచురించడం ద్వారా మీడియా సంస్థలకు విశ్వసనీయత పెరుగుతుందన్నారు. నేటి అధునిక సమాజం సోషల్, వెబ్ మీడియాల ప్రభావానికి లోనవుతోందన్నారు. కొన్ని మీడియాలు సంచలనాల కోసం అత్యుత్సాహంతో కట్టు తప్పుతున్నాయన్నారు ఆయా సంస్థల వలన వ్యక్తులకు, సమూహాలకు ఎన్న నష్టాలు కలిగే ప్రమాదం ఉందన్నారు. కొందరి స్వార్థం కోసం మిగతా 2 లో ...

స్టీల్ ప్లాంటు పరిరక్షణే ధ్యేయం

మాజీ ఎమ్మెల్యే కదిరి బాబూరావు

3లో

గంటవాని పల్లి వాగును పరిశీలించిన ఎరీక్షన్ బాబు

అభివృద్ధి పనులను ప్రారంభించిన 'ముత్తుముల'

3 లో..

తరలి వెళ్లిన గణనాథులు

ప్రశాంతంగా నిమజ్జనం వేడుకలు

విశాలాంధ్ర-పామూరు : పామూరు పట్టణంలో గత 5 రోజుల నుండి,అన్నదానాలు, ఫలహారాలు, సాంస్కృతిక కార్యక్రమాలు అలరింపబడి నిత్య పూజలతో ఆరాధింపబడిన గణనాథులు ఆదివారం సాయంత్రం ఎంత వైభవముతో నిమజ్జనానికి తరలి వెళ్లాయి. ఉదయం నుండి నాయక మండపాల వద్ద హోమాలతో ప్రారంభమై ఉట్టి కొట్టడం, మండపంలో వినాయకుని వద్ద ఉన్న లడ్డు, కలశం, హుండీ లను వేలం పాటల ద్వారా భక్తులు దక్కించుకున్నారు. తదుపరి మేళ, తాళాలు, తప్పెట్లు, బాణసంచా పేల్చుతూ స్త్రీ, పురుష భక్తులు వందలాదిమంది విగ్రహాల వెంట ఊరేంపుగా ఫలహారాలను పంపిణీ చేస్తూ గులాములు చల్లుకుంటూ, యువకుల నృత్యాలు, కేరింతలు తో దాదాపు 40 వినాయక విగ్రహాలు కనిగిరి రోడ్డులోని పాత చెరువులో నిమజ్జన కార్యక్రమాలను అత్యంత వైభవముగా నిర్వహించారు. బిజెపి నాయకుల ఆధ్వర్యంలో కనిగిరి రోడ్డులో గణేష్ విగ్రహాలకు స్వాగతం పలుకుతూ పూల వర్షం కురిపించారు. పంచాయతీ కార్యదర్శి జి అరవింద రెడ్డి నిమజ్జన కార్యక్రమాలను పర్యవేక్షించారు. ఎలాంటి అవాంఛనీయ సంఘటన జరగకుండా సిఐ ఎం భీమా నాయక్ ఆధ్వర్యంలో ఎస్ఐ టి అశోక్ బాబు, పోలీస్ సిబ్బంది బందోబస్తు నిర్వహించారు.

లడ్డు వేలం పాటల్లో భక్తుల ఉత్సాహం

విశాలాంధ్ర-సి ఎస్ పురం : మండలంలోని కోవిలంపాడు మరియు వడియరాజులనగర్‌లో ఉత్సవ కమిటీ ఆధ్వర్యంలో వినాయకుని విగ్రహాలను ఏర్పాటు చేసి ఐదు రోజులపాటు భక్తులు భక్తిశ్రద్ధలతో ప్రత్యేక పూజలు నిర్వహించారు. వినాయకుని లడ్డు వేలం పాటను నిర్వహించారు కోయిలంపాడు గ్రామంలో నిర్వహించిన వేలం పాటలో గోను వెంకట నారాయణ స్వామివారి లడ్డు ప్రసాదను ఒక లక్ష 40,000 రూపాయలకు దక్కించుకోగా కలశం పాట గోను రాశేఖర్ రెడ్డి 71 వేల రూపాయలకు మరియు హుండీ పాట గోను శివకృష్ణారెడ్డి 16 వేల రూపాయలకు దక్కించుకున్నారు అలాగే మండల కేంద్రంలోని వడియ రాజులనగర్ లో వేలంపాట నిర్వహించగా శ్రీ స్వామివారి లడ్డు ప్రసాదను బండారు బాలకృష్ణ ఒక లక్ష రూపాయలు అలాగే కలశం పాట ఇర్ల నారాయణ 2 లక్షల 53 వేల రూపాయలకు స్వాధీనం చేసుకున్నారు ఈ సందర్భంగా ఉత్సవ కమిటీ సభ్యులు వారిని సన్మానించారు.

శ్రీ నారాయణస్వామి దేవస్థానంలో ప్లాస్టిక్ నిర్మూలనకు భక్తులు సహకరించాలి

భక్తులకు వెదురు బుట్టలు పంపిణీ

విశాలాంధ్ర-సిఎస్‌పురం : ప్రకృతికి విఘాతం కలిగించే ప్లాస్టిక్ వాడకూడదని పర్యావరణ పరిరక్షణకు ప్రతి ఒక్కరు కృషి చేయాలని మండల టిడిపి అధ్యక్షుడు డాక్టర్ బొమ్మన బోయిన వెంకటేశ్వర్లు అన్నారు జిల్లాలో ప్రసిద్ధిగాంచిన మండలంలోని మిట్టపాలెం గ్రామంలో ప్రముఖ పుణ్యక్షేత్రం శ్రీ నారాయణస్వామి దేవస్థానంలో ఆదివారం శ్రీ నారాయణ స్వామి దేవస్థానం మాజీ చైర్మన్ పాములపాటి మాధవప్రసాద్ ఆధ్వర్యంలో ప్లాస్టిక్ వినియోగాన్ని శ్రీ నారాయణస్వామి దేవస్థానం ఆవరణలో అరికట్టే దిశగా ఇకపై భక్తులు స్వామివారి దర్శనానికి ప్లాస్టిక్ సంచుల్లో పూజా సామాగ్రి తీసుకురాకుండా ఉండేందుకు భక్తులకు సౌలభ్యం కల్పించేందుకు ప్రత్యేకంగా వెదురు బొంగులతో బుట్టలను విజయవాడలో తయారు చేయించి స్వామివారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు అనంతరం భక్తులకు పంపిణీ చేశారు ఈ సందర్భంగా పలువురు మాట్లాడుతూ పర్యావరణాన్ని కాపాడుటకు సాంప్రదాయ బద్ధంగా పూజా సామాగ్రి తీసుకురావడానికి ఎంతో ఉపయోగపడుతుందని అన్నారు శ్రీ నారాయణస్వామి దేవస్థానంలో చేపట్టిన ప్లాస్టిక్ నివారణ చర్యలను భక్తులు స్వాగతించి అభినందించారు ఈ కార్యక్రమంలో శ్రీ నారాయణ స్వామి వారి దేవస్థాన ధర్మకర్త కొమ్మినేని చిన్న ఆదినారాయణ, ప్రకాశం జిల్లా షీప్ సొసైటీ చైర్మన్ తోడేటి గోపి, మండల టిడిపి సీనియర్ నాయకులు బొబ్బూరి రమేష్, మాజీ ఎంపీపీ తోడేటి అల్లూరయ్య,బత్తుల వెంకటాద్రి, టిడిపి గ్రామ పార్టీ అధ్యక్షుడు అమడసాని బాలకేశవరెడ్డి, నీటి సంఘం అధ్యక్షులు దొనపాటి మోహన్ రెడ్డి, శ్రీ నారాయణ స్వామి దేవస్థానం మాజీ కమిటీ సభ్యులు పాలపర్తి నారాయణరావు, గోను చంద్రశేఖర్ రెడ్డి, విద్యా కమిటీ చైర్మన్ లు కాలువ నరసయ్య, సందలూరి బాలకాశయ్య, కోనంగి వెంకట కొండయ్య, చావా వెంకటసుబ్బయ్య ఉన్నారు.

పనిచేస్తేనే తగిన గుర్తింపు

(మొదటిపేజీ తరువాయి)

అందరినీ బలి చేయడం మంచి పద్ధతి కాదన్నారు. గతంలో తాను కూడా కొన్ని మీడియాల వలన తీవ్రంగా ఇబ్బందిపడ్డానన్నారు. సమాజాన్ని ర జుమార్గంలో నడిపే వాళ్లు ప్రజల్ని తప్పుదోవ పట్టించడం ఎంత వరకు సబబు అని అన్నారు. కూటమి ప్రభుత్వం జర్నలిస్టుల సంక్షేమానికి కట్టుబడి ఉందన్నారు. గత ప్రభుత్వాలు జర్నలిస్టులను అరెస్టు చేయడం, దాడులు చేయడంలాంటి దుశ్చర్యలకు పాల్పడ్డాయన్నారు. కానీ కూటమి ప్రభుత్వం జర్నలిస్టుల వృత్తి నైపుణ్యాలను పెంపొందించేందుకు ఇలాంటి మంచి శిక్షణా తరగతులు నిర్వహిస్తోందన్నారు. గ్రామీణ ప్రాంత విలేకరులు ఎన్నో ఇబ్బందుల నడుమ వృత్తి జీవనాన్ని సాగిస్తున్నారన్నారు. తన పరిధిలో విలేకరుల సమస్యల పరిష్కారానికి ఎల్లవేళలా ముందుంటానని అన్నారు. ఇప్పటికే తాను ఒకమారు జర్నలిస్టులకు ఇళ్ల స్థలాలు ఇప్పించానని అన్నారు. ఇంకా ఎవరైనా ఇంటి స్థలాలు పొందని అర్హులైన జర్నలిస్టులు ఉంటే తాను తప్పక వారికి న్యాయం చేస్తానన్నారు. మరో అతిధి మార్కాపురం డీఎస్పీ డాక్టర్ యు.నాగరాజు మాట్లాడుతూ ఒకనాటి జర్నలిజానికి, నేటి జర్నలిజానికి చాలా వ్యత్యాసం ఉందన్నారు. ఒకప్పుడు ఎలాంటి సదుపాయాలు, సాంకేతికత అందుబాటులో లేకపోయినా విలేకరులు ఎంతో కష్టపడి ఖచ్చితమైన సమాచారంతో మంచి కథనాలు అందించే వాళ్లన్నారు. కానీ నేడు నాణ్యతతో కూడా కథనాలు తగ్గిపోయాయన్నారు. ప్రస్తుతం ఎన్నో ఆధునిక సాంకేతిక పద్ధతులు అందుబాటులోకి వచ్చినా నాణ్యత మాత్రం పెరగడంలేదన్నారు. తాను కేవలం పత్రికలు చదవడం ద్వారా విజ్ఞానాన్ని సముపార్జించుకుని ఉన్నత స్థానానికి ఎదగగలిగానని అన్నారు. ప్రస్తుతం భాషపై పట్టు ఎంతో అవసరం అన్నారు. తెలుగు బాష ఎంతో సరళవంతమైనదో తప్పులు దొర్లితే అంతే క్లిష్టంగా మారుతుందన్నారు. విలేకరులు ఇలాంటి శిక్షణ తరగతులను సద్వినియోగం చేసుకోవాలన్నారు. నైపుణ్యాలను అభివృద్ధి చేసుకోవడం ద్వారానే ఏ రంగంలోనైనా పురోగతి సాధించగలం అన్నారు. సీఆర్ మీడియా అకాడమి చైర్మన్ ఆలపాటి సురేష్ కుమార్ మాట్లాడుతూ శిక్షణా తరగతులకు హాజరవ్వడానికే పరిమితం కాకుండా రేపటి నుంచి నేర్చుకున్న అంశాలను క్షేత్రంలో అమలు పర్చాలన్నారు. విలువలతో కూడిన జర్నలిజానికి ప్రాధాన్యం ఇవ్వాలన్నారు. జర్నలిస్టులు ఎవరి హక్కులకు భంగం కలిగించకుండా సమాజాన్ని మంచి మార్గంలో నడపడంలో కీలకపాత్ర పోషించాలన్నారు. ఏపీయూడబ్ల్యుజే రాష్ట్ర అధ్యక్షులు ఐవీ సుబ్బారావు మాట్లాడుతూ కష్టపడే తత్వం ఉంటే ఎవరైనా ఉన్నత శిఖరాలను అధిరోహించవచ్చన్నారు. జర్నలిస్టులు నిత్య విద్యార్థులన్నారు. నిరంతరం సమాచార సముపార్జనకు కృషి చేస్తేనే మంచి కథనాలు వెలువడుతాయన్నారు. మనసుపెట్టి పనిచేస్తే సమాజంలోని ఎన్నో రుగ్మతలను రూపుమాపే శక్తి జర్నలిజానికి ఉందన్నారు. ప్రభుత్వాలు, ప్రజలకు వారధిగా బాధ్యతాయుతంగా పనిచేసి మంచి గుర్తింపు తెచ్చుకోవాలన్నారు. ఉదయం 10.00 గంటల నుంచి సాయంత్రం 4.00 గంటల వరకు నాలుగు అంశాలపై విలేకరులకు శిక్షణ ఇచ్చారు. కృత్రిమ మేధపై సీనియర్ జర్నలిస్టు విజయ్‌కుమార్ విలేకరుల నుంచి డెస్క్ ఏం కోరుకుంటోంది అనే అంశంపై నెల్లూరు ఆంధ్రజ్యోతి ఎడిషన్ ఇన్చార్జి రామకృష్ణ పత్రికా బాషా మెళకువలపై ఆంధ్రజ్యోతి సెంట్రల్ డెస్క్ విభాగం సీనియర్ జర్నలిస్టు సతీష్, ఎలక్ట్రానిక్ మీడియా రిపోర్టింగ్‌లపై మెళకువలు అంశంపై 10 టీవీ బ్యూరో చీఫ్ కెజయరాజు శిక్షణ ఇచ్చారు. అనంతరం ముగింపు సభలో శిక్షణలో పాల్గొన్న విలేకరులకు సర్టిఫికెట్లు, వివిధ అంశాలపై అకాడమీ ప్రచురించిన పుస్తకాలను అందజేశారు. ఈ కార్యక్రమంలో అకాడమీ కార్యదర్శి మణిరాము, ఏఎంసీ చైర్మన్ మాలపాటి వెంకటరెడ్డి, ఏ1 గ్లోబల్ విద్యాసంస్థల అధినేత డాక్టర్ మీర్జా షంషీర్ అలీబేగ్, ఏపీయూడబ్ల్యుజే రాష్ట్ర కార్యదర్శి అలుగుల సురేష్ యూనియన్ ఎలక్ట్రానిక్ మీడియా విభాగం రాష్ట్ర అధ్యక్షులు వి.శివ. యూనియన్ జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు ఎన్వి రమణ, జిల్లా సహాయ కార్యదర్శి బంకా శ్రీనివాసరావు, డి.కనకయ్య, వార్త బ్రాంచ్ మేనేజర్ మూల అల్లూరిరెడ్డి, మార్కాపురం ప్రెస్ క్లబ్ అధ్యక్షులు డి.మోహన్ రెడ్డి పాల్గొన్నారు.

మహర్దశ..!

(మొదటిపేజీ తరువాయి)

జరిగింది. అదేవిధంగా కొమ్మాలపాడు-1కు రూ.51.30 లక్షలు, కొమ్మాలపాడు-2లో రూ.38.30 లక్షల మేర విడుదల చేశారు. వీటితో పాటు కుందుర్రు-1కి రూ.31.50లక్షలు, కుందుర్రు-2లో రూ.34.04లక్షలు, కుందుర్రు-3లో రూ.88.30లక్షలు, కుందుర్రు-4కు రూ.104.20 లక్షల చొప్పున కేటాయించారు. మామిళ్లపల్లి-1లో రూ.41.10లక్షలు, మామిళ్లపల్లి-2కి రూ.35.46లక్షలు, మామిళ్లపల్లి-3లోనూ రూ.58.30 లక్షలు విడుదల చేశారు. మిన్నెకల్లు-1లో రూ.13.86లక్షలు, మిన్నెకల్లు-2కు రూ.54.00లక్షలు, మక్కెనవారిపాలెంలో రూ.49.20 లక్షలు చొప్పున నిధులు మంజూరు చేయడం జరిగింది. పాతమగులూరు-1లో రూ.26.56లక్షలు, పాతమగులూరు-2కు రూ.154.50 లక్షలు, పుట్టావారిపాలేనికి రూ.18.70 లక్షలు, సజ్జాపురంలో రూ.53.00లక్షలు, సంతమగులూరుకు రూ.92.50లక్షలు, తంగేడుమల్లిలో రూ.67.20లక్షలు, వెల్లలచెరువు-1కి రూ.23.18లక్షలు, వెల్లలచెరువు-2లో రూ.116.60 లక్షల చొప్పున నిధులు మంజూరు చేశారు.

- మూడు గ్రామాల్లో పైపులైన్ పనులు ప్రారంభం..

అద్దంకి గ్రామీణ నీటి సరఫరా విభాగం(ఆర్.డబ్ల్యు.ఎస్.) డీఈ ఎ.శ్రీనివాసులు పర్యవేక్షణలో సంతమాగులూరు మండలం ఏఈ షేక్.ఖాశిం ఆధ్వర్యంలో జల్ జీవన్ మిషన్ ద్వారా మంచినీటి పథకాల పునరుద్ధరణ పనులు ముమ్మరంగా సాగుతున్నాయి. ఇప్పటికే సంతమాగులూరు, ఏల్చూరు, కుందుర్రు పంచాయతీల్లో పనులు జరుగుతున్నాయి. ఆయా గ్రామాల్లోని అంతర్గత వీధుల మీదుగా భూగర్భంలో పెద్ద సైజు పైపులను ఏర్పాటు చేసి, వాటికి అనుసంధానంగా ఇంటింటికీ కొళాయిల కోసం సన్న పైపులు బిగిస్తున్నారు. ఉన్నతాధికారుల నుంచి అనుమతులు రాగానే మిగతా పంచాయతీలోనూ పనులు ప్రారంభిస్తామని ఏఈ ఖాశిం తెలిపారు.

- తీరనున్న ప్రజల దాహార్తి సమస్య..

ఏళ్లతరబడి మండల ప్రజలు తాగునీటి ఇబ్బందులు పడుతున్నారు. మంచినీటి ట్యాంకులు ఉన్నప్పటికీ అలంకార ప్రాయంగా దర్శనమిస్తున్నాయి. అధికారులు, పాలకులు దృష్టికి ఎన్నిసార్లు తీసుకెళ్లినా ఫలితం లేకపోయింది. గత ఎన్నికల ప్రచారంలో అద్దంకి ఎమ్మెల్యే, రాష్ట్ర విద్యుత్ శాఖ మంత్రి గొట్టిపాటి రవికుమార్ ఆయా గ్రామాల్లో ప్రచారం నిర్వహించారు. ఆ సమయంలో మంత్రి దృష్టికి తాగునీటి సమస్యపై ఏకరవు పెట్టారు. అప్పట్లో ఆయన కూటమి ప్రభుత్వం అధికారంలోకి వస్తే, కచ్చితంగా ప్రత్యేక నిధులు విడుదల చేయిస్తామని హామీ ఇచ్చారు. ఇచ్చిన హామీలను నిలబెట్టుకుంటూ రూ.14.52 కోట్లు నిధులు విడుదల చేయించారు. ఇప్పటికే కొన్ని చోట్ల పనులు ప్రారంభం కావడంతో పాటు మిగిలిన ప్రాంతాల్లో విధి విధానాలపై సంబంధిత శాఖ అధికారులు కసరత్తు చేస్తున్నారు. దీంతో ప్రజల తాగునీటి సమస్య పరిష్కారానికి మార్గం సుగమం అయిందని అభిప్రాయాలు వ్యక్తం అవుతున్నాయి.

- విశాలాంధ్ర దినపత్రికలోనూ కథనం ప్రచురణ..

సంతమాగులూరు మండలంలో తాగునీటి ఎద్దడి పై ఇటీవల కాలంలో (2025, మే 12న) విశాలాంధ్ర దినపత్రికలో ప్రత్యేక కథనం ప్రచురించడం జరిగింది. ఆ కథనంలో మంచినీటి ట్యాంకులు పరిస్థితి, పైపులైన్ల దుస్థితిపై సమగ్రమైన సమాచారాన్ని పాలకులు, అధికారుల ముందు ఉంచడం జరిగింది. విప్లవ భావజాలాన్ని పునికిపుచ్చుకొన్న విశాలాంధ్ర దినపత్రిక ఎల్లవేళలా ప్రజా సమస్యలపై అక్షరాక్షరం సంధిస్తూనే ఉంటుంది అనేందుకు ఇదో నిదర్శనం.

- ఫలించిన సీపీఐ, ప్రజాసంఘాల. పోరాటాలు..

సంతమాగులూరు మండలంలో మంచినీటి సమస్యపై సీపీఐ, ప్రజాసంఘాలు గతంలో చేసిన పోరాటాలు ఫలించాయని బాపట్ల జిల్లా సీపీఐ కార్యదర్శి తన్నీరు సింగరకొండ, మండల సమితి కార్యదర్శి షేక్.ఖాదర్ బాషా పేర్కొన్నారు. నాడు శుద్ధజల కేంద్రాలు కూడా లేని కాలంలో ప్రజలతో కలిసి ఖాళీ బిందెలతో రోడ్లపైకి వచ్చిన రోజులను గుర్తు చేశారు. మంచినీటి ట్యాంకులు ఉన్నప్పటికీ, నిరుపయోగంగా ఉండటాన్ని పాలకులు, అధికారులను తూర్పారబట్టినట్లు తెలిపారు. ఇన్నేళ్లకు ప్రజల దాహం కేకలు పాలకులకు వినిపించడం, నిధులు కేటాయించడాన్ని వారు స్వాగతించారు.

స్టీల్ ప్లాంటు పరిరక్షణే ధ్యేయం

మాజీ ఎమ్మెల్యే కదిరి బాబురావు

విశాలాంధ్ర-సిఎస్ పురం : విశాఖ ఉక్కు ఆంధ్రుల హక్కని స్టీల్ ప్లాంట్‌ను ప్రైవేటీకరణ చేస్తుంటే కూటమి ప్రభుత్వానికి చీమ కుట్టినట్టయిన లేదని మాజీ శాసనసభ్యులు విశాఖపట్నం పార్లమెంట్ వైసీపీ పరిశీలకులు కదిరి బాబురావు అన్నారు. ఆదివారం వైయస్సార్సీపి విశాఖ పట్నం జిల్లా వైసీపి విస్తృత స్థాయి సమావేశం మద్దిలపాలెం వైసీపీ పార్టీ కార్యాలయంలో పార్టీ జిల్లా అధ్యక్షుడు కేకే రాజు ఆధ్వక్షతన జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా శాసనమండలి విపక్షనేత బొత్స సత్యనారాయణతో కలిసి కదిరి బాబురావు పాల్గొన్నారు. ఈ సందర్భంగా కదిరి బాబురావు మాట్లాడుతూ స్టీల్ ప్లాంట్ ప్రైవేటీకరణ చేస్తే రాజీనామాలు చేస్తామన్న అప్పటి టీడీపి ఎమ్మెల్యేలు నేడు నోరు మెదపడం లేదన్నారు. స్టీల్ ప్లాంట్ ప్రయివేటీకరణకు వ్యతిరేఖంగా త్వరలో యాక్షన్ ప్లాన్ రూపొందించి కూటమి ప్రభుత్వం పై వైసిపి పోరాటం చేస్తుందని అన్నారు. విశాఖ జిల్లాలో బూత్, పట్టణ, మండల కమిటీలు త్వరగా పూర్తి చేయాలన్నారు. పార్టీ కోసం కష్టపడుతున్న నిజమైన వైసీపీ కార్యకర్తలకి పార్టీ పదవులు ఇవ్వాలని సూచించారు. బాబు ష్యూరీటి మోసం గ్యారంటీ ఇంటింటి కార్యక్రమం వేగవంతం చేసి కూటమి ప్రభుత్వ మోసాలను ప్రజల్లోకి తీసుకెళ్లాలని సూచించారు. ఈ సమావేశంలో మాజీ మంత్రి గుడివాడ అమర్నాద్, పసుపులేటి బాల రాజు, సమన్వయ కర్తలు వాసుపల్లి గణేష్ కుమార్, మొల్లి అప్పారావు, తిప్పల శ్రీనివాస్ దేవన్ రెడ్డి, శాసన మండలి సభ్యులు కుంభ రవి బాబు, మాజీ శాసన సభ్యులు తిప్పల నాగిరెడ్డి, తైనాల విజయ కుమార్, తిప్పల గురుమూర్తి రెడ్డి, చింతలపూడి వెంకట రామయ్య, మాజీ నగర మేయర్ గోలగాని హరి వెంకట కుమారి, డిప్యూటీ మేయర్ కోటమూరి సతీష్ పాల్గొన్నారు.

వైసీపీ బలోపేతానికి గ్రామ కమిటీలు కీలకం

విశాలాంధ్ర-వెలిగండ్ల : వైఎస్ఆర్సిపి పార్టీ బలోపేతానికి గ్రామ కమిటీలు కీలకమవుతారని ప్రకాశం జిల్లా వైఎస్ఆర్సిపి ఉపాధ్యక్షులు, జిల్లా జడ్పిటిసి సంఘం అధ్యక్షులు, వెలిగండ్ల జడ్పిటిసి మీడియాలో గుంటక తిరుపతిరెడ్డి అన్నారు. ఆదివారం మండలంలోని వైసిపి కార్యాలయంలో మండల స్థాయి నాయకులతో సమావేశం నిర్వహించారు. ఆయన మాట్లాడుతూ గ్రామ కమిటీలను బలోపేతం చేసుకోవలసిన బాధ్యత మండల నాయకత్వంపై ఉందని గ్రామ కమిటీలు గ్రామస్థాయిలో పనిచేసినప్పుడే ప్రజలకు పార్టీపై నమ్మకం పెరుగుతుంది గ్రామాలలో ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలను అధిష్టానం దృష్టికి తీసుకువెళ్లి వారి సమస్యలపై ప్రభుత్వం ద్వారా ఆ ప్రజలకు న్యాయం చేసే విధంగా కృషి చేయాలని అన్నారు. అందుకు గ్రామ కమిటీలను బలోపేతం చేసుకోవాలని సూచించారు కార్యక్రమంలో కన్వీనర్ గజ్జల వెంకటరెడ్డి, మాజీ సింగిల్ విండో అధ్యక్షులు పోల్లా సుబ్రమణ్యం, చిలకల నారాయణరెడ్డి, దాదా సోమయ్య, తాతపూడి నాని, గంజి రవీంద్ర రెడ్డి, కార్యకర్తలు పాల్గొన్నారు.

శాఖా గ్రంథాలయంలో 'చదవడం నాకిష్టం'

విశాలాంధ్ర-టంగుటూరు : మండల కేంద్రమైన టంగుటూరులోని స్థానిక శాఖా గ్రంథాలయంలో ఆదివారం చదవటం నాకిష్టం కార్యక్రమం నిర్వహించారు. గ్రంథాలయ నిర్వాహకులు గుమ్మడి వర్ధనరాజు మాట్లాడుతూ ఇలాంటి గ్రంథాలయాల వలన ఎంతో మంది నిరుపేదలు మేధావులుగా తయారయ్యారన్నారు. అంతేకాకుండా అనేక మంది గ్రూప్స్‌కు ప్రిపేర్ అయ్యే విద్యార్థులు కూడా ప్రతి ఆదివారం గ్రంథాయాలకు వెళ్లి తమకు అవసరమైన మెటీరియల్‌ను పుస్తకాలలో నోట్ చేసుకొని ఉన్నతమైన ఉద్యోగాలు సాధించారన్నారు. కావున ప్రతి తల్లిదండ్రులు తమ పిల్లలను ప్రతి ఆదివారం నిర్వహించే గ్రంథాలయాలకు పంపి తమ పిల్లలను కూడా మేధావులుగా, ఉన్నతమైన అధికారులుగా చూడాలని ఆకాంక్షిస్తున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో విద్యార్థులు అధిక సంఖ్యలో పాల్గొని తమకు నచ్చిన పుస్తకాలను చదివి విజ్ఞానాన్ని సంపాదించుకున్నారు.

మన పాఠశాల - మన ఆత్మ గౌరవం

విశాలాంధ్ర-ఒంగోలు : ఒంగోలులోని ఏకేవీకే కళాశాలలో ఆంధ్రప్రదేశ్ ఉపాధ్యాయ సంఘం ఆధ్వర్యంలో మన పాఠశాల మన ఆత్మగౌరవం పోస్టర్ను ఆర్ఎస్ఎస్ ప్రాంత కార్యవాహ ఏ వేణుగోపాల్ నాయుడు ఆవిష్కరించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలలను తల్లిదండ్రులు ప్రోత్సహించేలాగా చూడాలని, విద్యార్థులలో నైతిక విలువలు పెంపొందించే విధంగా ఉపాధ్యాయులు బోధించాలని, మాతృభాషలో విద్యాబోధన జరుగునట్లు ఆపస్ కృషి చేయాలని అన్నారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర సంఘటన కార్యదర్శి సి.హెచ్ శ్రావణ కుమార్, ప్రకాశం జిల్లా అధ్యక్షులు కే. మల్లికార్జున రావు, ఆంధ్రకేసరి విద్యా కేంద్ర అధ్యక్షులు మండవ నాగేశ్వరరావు జిల్లా బాధ్యులు కే. శంకర్రావు, బి .వి.ఎస్ గుణ ప్రసాద్, వై.కోటేశ్వరరావు, కే .విశ్వేశ్వరరావు, మధుసూదనరావు, ప్రసాద్, రాము ,హనుమంతరావు తదితరులు పాల్గొన్నారు.

మేలైన యాజమాన్య పద్ధతులను పాటించండి

విశాలాంధ్ర-దర్శి : రైతులు మేలైన యాజమాన్య పద్ధతులతో పంటలు సాగు చేసుకోవాలని నరసింహులు వ్యవసాయ అధికారి రాదా అన్నారు. ఆదివారం మండలంలోని వెంకటాచలపల్లి గ్రామంలో పొలంబడి కార్యక్రమం భాగంగా మట్టి నమూనాల సేకరించి వ్యవసాయ యాజమాన్య పద్ధతులను రైతుల వివరించారు. రైతులు మట్టిన మూల ఆధారంగానే వ్యవసాయ అధికారులు చూసిన మేరకు ఎరువుల వాడకం చేపట్టడం వలన పంట పెట్టుబడి ఖర్చు తగ్గుతుందని రైతులకు వివరించారు విత్తని శుద్ధి చేసుకోవడం వలన బ్యాక్టీరియా గాలిలోని నత్రజని నేలలో స్థిరీకరించేందుకు ఉపయోగపడుతుందని అన్నారు ఈ కార్యక్రమంలో విఏ ఏ కోట నాయక్ పాల్గొన్నారు.

అభివృద్ధి పనులను ప్రారంభించిన 'ముత్తుముల'

విశాలాంధ్ర - గిద్దలూరు : అభివృద్ధి కార్యక్రమాలే ధ్యేయంగా పనిచేస్తున్నట్లు గిద్దలూరు శాసనసభ్యులు అశోక్ రెడ్డి తెలిపారు. ఆదివారం చోళ్ళవీడు గ్రామ పంచాయతలో గిద్దలూరు శాసనసభ్యులు ముత్తుముల అశోక్ రెడ్డి రూ.కోటి ఇరవై రెండు లక్షల అభివృద్ధి కార్యక్రమాలను ప్రారంభించారు. గ్రామంలో నూతనంగా రూ. 43.60 లక్షలతో రూపాయలతో నిర్మించిన సచివాలయ భవనాన్ని రిబ్బన్ కట్ చేసి ప్రారంభించారు. అనంతరం రూ. 24 లక్షలతో నిర్మించిన రైతు భరోసా కేంద్రాన్ని, రూ. 20.80 లక్షలతో నిర్మించిన హెల్త్ సెంటర్‌ను, రూ. 34 లక్షలతో నిర్మించిన అంతర్గత సిమెంట్ రోడ్లను ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే అశోక్‌రెడ్డి మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన ఏడాది కాలంలో ప్రతి గ్రామంలో అభివృద్ధి పనులు వేగవంతం అయ్యాయని, ప్రజా అభీష్టం మేరకు కూటమి ప్రభుత్వం పాలన కొనసాగిస్తున్నామన్నారు. ఈ కార్యక్రమంలో రాచర్ల మండల పార్టీ అధ్యక్షుడు కటికె యోగానంద్, సొసైటీ బ్యాంక్ చైర్మన్ గోపిరెడ్డి జీవనేశ్వర్ రెడ్డి మాజీ జడ్పిటిసి సభ్యులు బత్తిని వెంకటేశ్వర్లు, ఎంపీడీఓ వెంకట్రామిరెడ్డి, పంచాయతీ రాజ్ డి.ఈ సుబ్బారెడ్డి, ఏ.ఈ సుబ్బారావు, బత్తిని రామకృష్ణ, బత్తిని రాజశేఖర్, ఈదుల రంగస్వామి రెడ్డి, యాస శ్రీనివాసరావు పాల్గొన్నారు.

త్రిపురాంతకంలో ఉచిత క్యాన్సర్ వైద్య శిబిరం

విశాలాంధ్ర-త్రిపురాంతకం : త్రిపురాంతకం ఆదివారం ఉచిత క్యాన్సర్ వైద్య శిబిరం మండల కేంద్రంలోని బాలవిహార్ పాఠశాలలో నిర్వహించారు. ఈ వైద్య శిబిరం శ్రీనివాస వైద్యశాల ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ వైద్య శిబిరం శేషాద్రి క్యాన్సర్ వైద్యాశాల డాక్టర్ గోనుగుంట్ల రామ కిషన్, సిబ్బంది వచ్చిన రోగులను వైద్య పరీక్షలు నిర్వహించి వారికి తగు సలహాలు సూచనలు అందించారు. క్యాన్సర్ వ్యాదికి ప్రధాన కారణాలు ప్లాస్టిక్ వాడకం, దూమపానం, పోగాకు అధికంగా వాడటం వలన సంభవిస్తుంది. సుమారుగా 100 మందికి పరీక్షలు నిర్వహించగా 10 మందికి క్యాన్సర్ లక్షణాలు ఉన్నట్లు గుర్తించారు. శేషాద్రి వైద్యాశాలలో యన్టీఆర్ వైద్య సేవలు అందుబాటులో ఉన్నాయని తెలిపారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ శ్రీనివాసరావు, రాజాబాబు, వైద్యాశాల సిబ్బంది సుకన్య, సిసింద్రీ, పబ్లిక్ రిలేషన్ ఆఫీసర్ సుబ్బారావు పాల్గొన్నారు.

గంటవాని పల్లి వాగును పరిశీలించిన ఎరీక్షన్ బాబు

విశాలాంధ్ర-పెద్ద దోర్నాల : దోర్నాల మండలం గంటవానిపల్లి బ్రిడ్జికి ముఖ్యమంత్రి చంద్రబాబు ఆదేశాలతో 3 కోట్ల రూపాయల నిధులు మంజూరు చేపించినట్లు ఎర్రగొండపాలెం టిడిపి ఇన్చార్జ్ గూడూరి ఎరీక్షన్ బాబు తెలిపారు. ఆదివారం మండలంలోని గంటవాని పల్లి వద్ద బ్రిడ్జిని పరిశీలించారు. గత వారం రోజులుగా కురుస్తున్న వర్షాలకు బ్రిడ్జి పై వాగు ప్రవహించడంతో ప్రజలు ఆ గ్రామం నుండి బయటకు రావాలంటే వాగు దాటుకొని రావాలా, కానీ వాగు వస్తే ఇబ్బందులు ఎదుర్కొంటున్నట్టు ప్రజలు తెలిపారు. ప్రజల ఇబ్బందులు గమనించిన ఎరీక్షన్ బాబు, స్పందించి బ్రిడ్జిని నిర్మాణ చేపట్టేందుకు చర్యలు తీసుకున్నట్లు తెలిపారు. ఈ సందర్భంగా అధికారికంగా తెలిపిన ఎరిక్షన్ బాబు దోర్నాల మండలంలోని గంటవానిపల్లి బ్రిడ్జి -దశాబ్దాల సమస్య కు పరిష్కారం చూపిన ఎరిక్షన్ బాబు, త్వరలోనే పనులను ప్రారంభిస్తామని, ప్రజల సమస్యలను తీర్చడమే తమ లక్ష్యమని తెలిపిన ఎరిక్షన్ బాబు,ప్రభుత్వానికి, ఎరిక్షన్ బాబు గకి ధన్యవాదములు తెలిపిన గంటవానిపల్లి ప్రజలు,కలెక్టర్ ఆదేశాలతో ఐదు లక్షల తాత్కాలిక మరమ్మతులు చేపట్టాలని తెలిపారు.స్పందించిన కూటమి ప్రభుత్వం ఉపముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ ఆదేశాల మేరకు మూడు కోట్ల రూపాయలతో కొత్త బ్రిడ్జి నిర్మాణానికి హామీ ఇచ్చారు. ఈ సందర్భంగా గంటవానిపల్లి ప్రజలు గూడూరీ ఎరిక్షన్ బాబుకు ప్రత్యేకమైన కృతజ్ఞతలు తెలియజేశారు. అనంతరం ఎస్సీ పాలెం దానం భార్య అనారోగ్యంతో మృతి చెందడంతో, భౌతిక కాయానికి పూలమాలు వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో దోర్నాల మండల టిడిపి నాయకులు షేక్ మాబు, కొప్పుల వెంకట సుబ్బారెడ్డి, దోర్నాల మాజీ సర్పంచ్ వెచ్చా హర గోపాల్, దొడ్డ శేషాద్రి, షేక్ మంజూర్. భాష పాల్గొన్నారు.

రహదారులను కమ్మేసిన చిల్లచెట్లు

- ఎదురుగా వస్తున్న వాహనాలు కనిపించని వైనం
- తరచూ ప్రమాదాలు..పట్టించుకోని అధికారులు
- ఆందోళనలో వాహనదారులు

విశాలాంధ్ర-పీసీపల్లి : ప్రధాన రహదారులకు ఇరు వైపులా చిల్లచెట్లు ముళ్ళ పొదలు పెరిగిపోయాయి ఏపుగా పెరిగిన ముళ్ల చెట్లతో ఎదురుగా వస్తున్న వాహనాలు కనిపించక వాహనదారులు తరచూ ప్రమాదాలకు గురవుతున్నారు. గడిచిన రోజుల్లో జరిగిన రోడ్డు ప్రమాదాల్లో అధికశాతం ముళ్లచెట్లే ప్రమాదాలకు కారణంగా మారాయంటే పరిస్థితి ఎలా ఉందో ఇట్టే అర్థం చేసుకోవచ్చు పెదఅలవలపాడు నుండి మండల కేంద్రమైన పీసీపల్లి వరిమడుగు ఇర్లపాడు గుంటుపల్లి మీదుగా బొట్లగూడూరు పెద అలవలపాడు నుండి చౌటగోగులపల్లి పాలేటిగంగ నుండి వెంగలాపురం పెద అలవలపాడు నుండి మెంతుంవారుపల్లి గ్రామీణ రహదారి పోతవరం నేరేడుపల్లి మురుగమ్మి వెళ్లే ఆర్అండ్‌బీ పంచాయతీరాజ్ ప్రధాన రహదారిలో రోడ్డుకిరువైపులా చిల్లచెట్లు ఏపుగా పెరిగిపోయి అనేక ప్రమాదాలు జరిగి ప్రజలు ప్రాణాలను కోల్పోతున్నా పట్టించుకునే నాథుడే కరువయ్యారు. అన్ని శాఖల అధికారులు పీసీపల్లి మండలానికి అదే రోడ్లపై రాకపోకల సాగిస్తున్నా రోడ్ల కి ఇరువైపులా ఏపుగా పెరిగిన చిల్లచెట్లు సంబంధిత అధికారులకు కానరావడం లేదు. రాత్రి సమయాల్లో మరింత ఇబ్బందికరంగా ఉందని వాహనదారులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. రాత్రి వేళల్లో కర్ర ట్రాక్టర్లు డోర్లు తీసుకుని అధిక వేగంతో రాకపోకలు సాగిస్తుంటాయని మలుపుల వద్ద ఎదురుగా వస్తున్న వాహనాలు చిల్లచెట్లు కమ్మేయడంతో సరిగా కానరాక అనేక ప్రమాదాలు జరిగినట్లు వాహనదారులు వాపోతున్నారు. ప్రమాదకర మైన మూలమలుపులలో హెచ్చరిక బోర్డులు ఏర్పాటు చేయకపోవడంతో వాహనదారులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. ఇప్పటికైనా సంబంధిత ఆర్అండ్‌బీ పంచాయతీ రాజ్ అధికారులు దృష్టిసారించి రోడ్డుకు ఇరువైపులా ప్రమాద భరితంగా పెరిగిపోతున్న ముళ్ళచెట్లను తొలగించి ప్రమాదకరమైన మలుపుల వద్ద హెచ్చరిక బోర్డులు ఏర్పాటు చేయాలని వాహనదారులు కోరతున్నారు.

చీమకుర్తిలో ఎమ్మెస్సార్ నగర్ లేఅవుట్

విశాలాంధ్ర-చీమకుర్తి : చీమకుర్తి పట్టణంలో గల కె.వి పాలెం రోడ్డులో రామచంద్రా మిషన్ పక్కన నూతనంగా ఏర్పాటు చేసినటువంటి మొట్టమొదటి డిటిసిపి అప్రూవల్ లేఅవుట్ అయినా ఎమ్మెస్సార్ నగర్ పేరుతో ఎంవీఆర్ గ్రూపు యొక్క చైర్మన్ మారం వెంకారెడ్డి చేతుల మీదుగా ఘనంగా ప్రారంభించడం జరిగింది. ఈ కార్యక్రమంలో భాగంగా మారం వెంకారెడ్డి ఎమ్మెస్సార్ నగర్ లేఅవుట్ యొక్క బ్రోచర్ ఓపెన్ చేయడం జరిగింది. వెంకారెడ్డి మాట్లాడుతూ 100శాతం క్లియర్ టైటిల్‌తో ప్రభుత్వ నిబంధనలు మరియు అనుమతులను స్వీకరించి చీమకుర్తి మున్సిపాలిటీ పరిధిలో మొట్టమొదటి డిటిసిపి అప్రూవల్ చేయబడిన 45 అడుగుల తారు రోడ్లు,డ్రైనేజీ వ్యవస్థ,విద్యుత్ సౌకర్యం, చుట్టూ కాంపౌండ్ వాల్, చిల్డ్రన్స్ పార్క్ ఇలా అన్ని సౌకర్యాలతో ఏర్పాటు చేసి అందరికంటే తక్కువ ధరలకు అందుబాటులో ఉంచడం జరిగిందని తెలిపారు. ఈ కార్యక్రమంలో గోపిరెడ్డి సుధీర్ రెడ్డి,పోకూరి రామకృష్ణారెడ్డి, అవిశనేని వెంకన్న, వేమా శ్రీనివాసరావు, రౌతు సుబ్బారావు, పులకం కోటిరెడ్డి,ఆలపాటి నరసింహారావు,పేరం శ్రీనివాసరావు పాల్గొన్నారు.

నేడు కొమరోలులో విద్యుత్ సరఫరాకు అంతరాయం

విశాలాంధ్ర-కొమరోలు : మండలంలోని బ్రాహ్మణపల్లి, ఎర్రపల్లి గ్రామాలకు సోమవారం విద్యుత్ సరఫరా నిలిచిపోతుందని ఏఈ శ్రీనివాసులు ఆదివారం ఓ ప్రకటనలో తెలిపారు. మరమ్మతుల కారణంగా ఉదయం 9 గంటల నుంచి మధ్యాహ్నం 3 గంటల వరకు విద్యుత్ సరఫరా నిలిచిపోతుందని ప్రజలు ఈ విషయాన్ని గుర్తించి అధికారులకు సహకరించాలన్నారు.

శ్రీ నారాయణస్వామి ఆలయంలో పూజలు

విశాలాంధ్ర-సిఎస్‌పురం : జిల్లాలో ప్రసిద్ధిగాంచిన ప్రముఖ పుణ్యక్షేత్రం మిట్టపాలెం శ్రీ నారాయణ స్వామి వారి దేవస్థానంలో స్వామివారికి భక్తులు భక్తిశ్రద్ధలతో ప్రత్యేక పూజలు చేశారు ఆదివారం స్వామివారికి ప్రీతికరమైన రోజు కావడంతో చుట్టుపక్కల గ్రామాల నుంచి పెద్ద ఎత్తున భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని అభిషేకోత్సవం, గోపూజ, మహా నైవేద్యం అర్చకుల వేదమంత్రాల నడుమ వైభవంగా నిర్వహించారు ఈ సందర్భముగా అర్చకులు మంకాళ ప్రసాద్ శర్మ పంచామృతాలతో స్వామివారి మూల విరాట్ మరియు శ్రీదేవి భూదేవి సమేత విష్ణుమూర్తి ఉత్సవమూర్తులను అభిషేకం పట్టు వస్త్రాలతో పూలమాలలతో అలంకరణ చేసి శ్రీ నారాయణ స్వామి దేవస్థానం కార్యనిర్వాహణాధికారి గిరిరాజు నరసింహ బాబు, శ్రీ నారాయణ స్వామి దేవస్థాన వ్యవస్థాపక ధర్మకర్త కొమ్మినేని చిన్న ఆదినారాయణ ఆధ్వర్యంలో ప్రత్యేక పూజ కార్యక్రమాలు నిర్వహించారు. భజంత్రీల మేళతాళాల నడుమ వేదమంత్రాలతో గోశాలలో గోపూజ కార్యక్రమం,ఆలయ ఆవరణం చుట్టూ ప్రదక్షిణలు చేసి పొంగలిని మహా నైవేద్యంగా స్వామివారికి సమర్పించారు. భక్తులు ఆలయానికి పూజా సామాగ్రి ప్లాస్టిక్ సంచులు బదులు వెదురు బుట్టలతో రావడం ప్రత్యేక ఆకర్షణగా నిలిచింది భక్తులు అధిక సంఖ్యలో హాజరై స్వామివారిని దర్శించుకుని పూజలు నిర్వహించారు ఈ కార్యక్రమాలలో మండల టిడిపి నాయకులు పాల్గొని స్వామివారిని దర్శించుకుని పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా అర్చకులు గోత్రనామాలతో భక్తులను ఆశీర్వదించి పూజలు నిర్వహించి స్వామివారి తీర్థ ప్రసాదాలు అంద జేశారు. తదుపరి భక్తులకు ఏర్పాటు చేసిన అన్న ప్రసాద వితరణ కార్యక్రమం నిర్వహించారు ఈ కార్యక్రమాలలో మండల టిడిపి అధ్యక్షుడు డాక్టర్ బొమ్మనబోయిన వెంకటేశ్వర్లు, బొబ్బూరి రమేష్, బత్తుల వెంకటాద్రి, గ్రామ పార్టీ అధ్యక్షుడు అమడసాని బాలకేశవరెడ్డి, మిరియం లక్ష్మీనారాయణ, శ్రీ నారాయణ స్వామి దేవస్థానం మాజీ చైర్మన్ పాములపాటి మాధవ ప్రసాద్, శ్రీ నారాయణ స్వామి దేవస్థానం మాజీ కమిటీ సభ్యులు పాలపర్తి నారాయణరావు, కోనంగి వెంకట కొండయ్య, సందలూరి బాల కాసయ్య, భక్తులు ఆలయ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా వినాయక నిమజ్జనం

విశాలాంధ్ర-ముండ్లమూరు : మండల కేంద్రమైన ముండ్లమూరు గ్రామంలో ఏర్పాటు చేసిన వినాయక విగ్రహాన్ని ఆదివారం గణేష్ నిమజ్జన కార్యక్రమాలు అత్యంత వైభవంగా జరిగింది. వినాయక స్వామికి గ్రామ ప్రజలు విశేష పూజలు నిర్వహించారు. డీజే సౌండ్ సిస్టం, డప్పు వాయిద్యాలు, మేళ తాళాల మధ్య టపాసులు కాలుస్తూ వినాయక స్వామిని గ్రామ పురవీధుల్లో ఊరేగింపుగా తిరుగుతూప్రజలకు అభయమిస్తున్నాడు. యువతి, యువత గులాములు చల్లుకుంటూ ఉత్సాహంగా నిమజ్జన కార్యక్రమంలో పాల్గొన్నారు. వినాయక నిమజ్జనం సందర్భంగా అన్నదాన కార్యక్రమాలు నిర్వహించారు.

గణేష్ నిమజ్జనంలో పాల్గొన్న శిద్దా సుధీర్

విశాలాంధ్ర-దర్శి : దర్శి ఆర్యవైశ్య కళ్యాణ మండపం లో ఆర్యవైశ్య యువజన సంఘం, డివిస్ నగర్ యూత్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ఘననాధుని నిమజ్జన పూజ కార్యక్రమం లో శిద్దా సుధీర్ బాబు పాల్గొన్నారు. అనంతరం అన్నదానం ప్రారంభించారు. శిద్దా సుధీర్ కుమార్ని ఆర్యవైశ్య ప్రముఖులు యువజన సంఘం నాయకులు శిద్దా సుధీర్ కుమార్ ని ఘనంగా సన్మానించారు. ఆర్యవైశ్య నాయకులు, యూత్ నాయకులు శిద్దా అభిమానులు పాల్గొన్నారు.

కదిరి బాబురావు విద్యాసంస్థల్లో..

విశాలాంధ్ర-సిఎస్ పురం : కదిరి బాబురావు వ్యవసాయ మరియు ఉద్యాన కళాశాలల ఆవరణలో విద్యార్థులు వినాయక చవితి పండుగ సందర్భంగా వినాయక విగ్రహాన్ని ఏర్పాటు చేశారు. గత మూడు రోజులుగా గణనాధునికి ప్రత్యేకంగా పూజ కార్యక్రమాలు నిర్వహించారు. శనివారం రాత్రి వినాయకుని నిమజ్జనం సందర్భంగా బాణా సంచా వేడుకలు ,మంగళ వాయిద్యాల నడుమ విద్యార్థులు, అధ్యాపకులు ఉత్సాహంగా గులాములు చల్లుకుంటూ నృత్యాలు చేశారు. ప్రత్యేకంగా ఏర్పాటు చేసిన ట్రాక్టర్ పై వినాయ కుడి విగ్రహాన్ని ఏర్పాటు చేసి కోయిలంపాడు, మిట్టపాలెం, భద్రాయపల్లె గ్రామాలమీదుగా గ్రామోత్సవం నిర్వహించారు. అనంతరం మన్నేరు వాగులో వినాయక నిమజ్జనం చేశారు.

లడ్డూ దక్కించుకున్న..యాదాల, బొల్లా

విశాలాంధ్ర-పామూరు : మండల కేంద్రమైన పామూరు పట్టణంలో ఆదివారం వినాయక విగ్రహాలు గత 5 రోజుల నుండి నిత్య పూజలు అందుకున్న గణనాథులు ఆదివారం కనిగిరి పాత చెరువులో నిమజ్జనం అయ్యాయి. శ్రీ వాసవి కన్యకా పరమేశ్వరి దేవస్థానం వద్ద ఏర్పాటుచేసిన వినాయకుని విగ్రహం వద్ద లడ్డు వేలం పాటలో పట్టణ ఉప సర్పంచ్ యాదాల వెంకట సాయి కిరణ్ 210000 కు సొంతం చేసుకున్నారు. అలాగే నెల్లూరు రోడ్డులోని వినాయకుని మండపం వద్ద జరిగిన లడ్డు వేలంలో ఎంపీటీసీ బొల్లా నరసింహారావు చౌదరి వేలంపాటలో 81 వేల రూపాయలకు లడ్డును, 17000 రూపాయలకు హుండీని దక్కించుకున్నారు.

బాలకృష్ణ 50ఏళ్ల సినీ ప్రస్థానం అభినందనీయం

విశాలాంధ్ర-పెద్ద దోర్నాల : నందమూరి బాలకృష్ణ ప్రస్థానంలో 50 ఏళ్లు పూర్తి చేసుకున్న సందర్భంగా దోర్నాల్లోని భ్రమరాంబ థియేటర్ వద్ద. ఆదివారం ఎన్.బి.కె అభిమాన సంఘం అధ్యక్షుడు మల్లయ్య అభినందనలు తెలిపారు. మల్లయ్య ఆధ్వర్యంలో దోర్నాల భ్రమరాంబ థియేటర్ వద్ద కేక్ కట్ చేసి అభినందనలు శుభాకాంక్షలు తెలియజేశారు.

ఉపాధ్యాయురాల చేయూత అభినందనీయం

విశాలాంధ్ర - యద్దనపూడి : తాను పనిచేసిన పాఠశాలకు చేయూత అందించటం అభినందనీయమని ఎంఈఓ పుల్లెల సుబ్రహ్మణ్యేశ్వరరావు అన్నారు. యద్దనపూడి ముద్దన హనుమయ్య జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో గణిత ఉపాధ్యాయురాలుగా పనిచేసే బదిలీ పై యనమదల ప్రాథమికోన్నత పాఠశాలకు వెళ్లిన ఉపాధ్యాయురాలు బండి నాగరాజకుమారి పాఠశాలకు 30 వేల విలువ గల బీరువాలు, మొక్కలు అందించారు. ఈ సందర్భంగా ఎంఈఓ మాట్లాడుతూ పాఠశాలకు 15 వేల రూపాయల విలువైన మొక్కలు,15 వేల రూపాయల విలువైన బీరువాను బహూకరించి తాను పనిచేసిన పాఠ శాలకు అభివృద్ధికి తోడ్పాటు అందించటం అభి నందనీయమని, మొక్కలను కడియం నర్సరీ నుండి తెప్పించి పాఠశాలలో రికార్డులు బద్రపరిచేందుకు అందించారన్నారు. ఈ ఉపాధ్యాయురాలు ఈ పాఠ శాల పూర్వ విద్యార్థిగా చదివి ఉండటం విశేషం. అనంతరం పాఠశాలలో ఉపాధ్యాయుల దంపతు లను ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో ఎంఈఓలు పుల్లెల సుబ్రహ్మణ్యేశ్వరరావు, చిలుకూరి గోపి, పాఠశాల ప్రధానోపాధ్యాయుడు యం. దేవేంద్రరావు ఉపాధ్యాయినీ ఉపాధ్యాయులు గ్రామస్థులు శాలువాలతో సత్కరించి అభినందించారు.

ఈపురుపాలెంలో స్వామిత్వ సర్వే

విశాలాంధ్ర - చీరాల రూరల్ : చీరాల మండలం ఈపురుపాలెం గ్రామ పంచాయితీ పరిధిలో స్వామిత్వ సర్వే నిర్వహించారు. ఈ సందర్భంగా పంచాయితీ కార్యదర్శి బి.మురళీ బాపూజీ మాట్లాడుతూ ప్రభుత్వ ఆదేశాల మేరకు ఖాళీ స్థలాలు, ఇళ్లకు యాజమాన్య హక్కులు కల్పించే ఉద్దేశంతో సర్వే నిర్వహించి కొలతలు తీస్తున్నట్లు తెలిపారు. ఈ సర్వే ద్వారా గ్రామీణుల ఆస్తిని ఆర్థికంగా వినియోగించుకునే వెసులుబాటు ఉంటుందన్నారు. గ్రామీణ ఆర్థిక ప్రణాళిక రూపకల్పనకు సర్వే ఉపయోగ పడుతుందన్నారు. ఈ కార్యక్రమంలో గ్రామ పంచాయితీ, సచివాలయ సిబ్బంది పాల్గొన్నారు.

నేడు పంగులూరు రానున్న మంత్రి రవికుమార్

విశాలాంధ్ర - జె.పంగులూరు : రాష్ట్ర విద్యుత్ శాఖ మంత్రి గొట్టిపాటి రవికుమార్ సోమవారం ఉదయం జెపంగులూరు గ్రామానికి వస్తున్నారని మంత్రి క్యాంపు కార్యాలయ బాధ్యులు తెలిపారు ఉదయం 10.30గంటలకు పంగులూరులో సామాజిక పెన్షన్ల పంపిణీ కార్యక్రమంలో పాల్గొంటారని 11.30 గంటలకు పంగులూరు గ్రామంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో విద్యార్థిని విద్యార్థులకు సైకిళ్ళ పంపిణీ కార్యక్రమంలో పాల్గొంటారని మంత్రి క్యాంపు కార్యాలయం నుండి ఒక ప్రకటనలో తెలిపారు.

చేనేత బకాయిలను వెంటనే చెల్లించాలి

విశాలాంధ్ర - చెరుకుపల్లి : చేనేత సహకార సంఘాలకు రాష్ట్ర ప్రభుత్వం చెల్లించాల్సిన రూ. 127.87 కోట్ల బకాయిలను తక్షణమే చెల్లించాలని ఆంధ్రప్రదేశ్ చేనేత కార్మిక సంఘం రాష్ట్ర సహాయ కార్యదర్శి గొట్టు ముక్కల బాలాజీ డిమాండ్ చేశారు. ఆదివారం ఆయన చెరుకుపల్లిలో విలేకరులతో మాట్లాడుతూ గత కొన్ని సంవత్సరాలుగా ప్రభుత్వ సహకార సంఘాలకు చెల్లించాల్సిన బకాయిలను చెల్లించకపోవడంతో ఆయా చేనేత సహకార సంఘాలు కార్మికులకు ఉపాధిని కల్పించలేక పోతున్నాయని దీంతో ఉపాధిని కోల్పోతున్న కార్మికులు ఆర్థిక ఇబ్బందులను ఎదుర్కొంటూ అర్ధ ఆకలిలో బతుకు సాగిస్తున్నారని బాలాజీ ఆవేదన వ్యక్తం చేశారు. ప్రభుత్వం 2013 నుంచి 2024 ఆర్థిక సంవత్సరం వరకు యారన్ సబ్సిడీ కింద రూ. 32.69కోట్లు, రిబేట్ పథకం ద్వారా రూ. 45.96 కోట్లు, త్రిఫ్ట్ పండ్ కింద రూ. 17.17 కోట్లు,పావల వడ్డీ కింద రూ. 11.05 కోట్లు, మార్కెటింగ్ ఇన్సెంటివ్ ద్వారా రూ. 21 కోట్ల బకాయిలు చెల్లించవల్సిఉందని బాలాజీ తెలిపారు. తక్షణమే బకాయిలు చెల్లించాలని బాలాజీ డిమాండ్ చేశారు. ఈ సమావేశంలో చేనేత కార్మిక సంఘం నాయకులు కొడాలి రామ కోటేశ్వరరావు, కె. వీరమోహనరావు తదితరులు పాల్గొన్నారు.

స్వచ్ఛ ఆంధ్రప్రదేశ్ మిషన్ కార్పొరేషన్ డైరెక్టర్‌గా వెంకటరమణారావు

విశాలాంధ్ర - చీరాల రూరల్ : స్వచ్ఛ ఆంధ్ర ప్రదేశ్ మిషన్ కార్పొరేషన్ డైరెక్టర్ గా చీరాల భారతీయ జనతా పార్టీ సీనియర్ నాయకులు, ఆ పార్టీ నేషనల్ కౌన్సిల్ సభ్యులు ముప్పాల వెంకట రమణ రావు నియమితులయ్యారు. ఆయన ఈ పదవిలో రాణించాలని చీరాల భారతీయ జనతా పార్టీ నాయకులు, కార్యకర్తలు అభినందించారు. ఈ సందర్భంగా రమణారావు మాట్లాడుతూ అంకిత భావంతో పని చేసే కార్యకర్తలకు గుర్తింపు లభిస్తుందన్నారు.

పవన్ మృతి పట్ల ఎమ్మెల్యే ఏలూరి దిగ్భ్రాంతి

విశాలాంధ్ర - యద్దనపూడి : మండలంలోని చింతపల్లి పాడు గ్రామానికి చెందిన,తెలుగు ప్రొఫెషనల్ వింగ్ పర్చూరు నియోజకవర్గ అధ్యక్షుడు వేంపరాల జితేంద్ర పవన్‌కుమార్ మృతి పట్ల ఎమ్మెల్యే ఏలూరి సాంబశివరావు దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. పవన్ మృతి పట్ల ఏలూరి సంతాపం తెలిపారు. ఆయన కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలిపారు. ఆయన మరణం తీవ్ర విచారకరమన్నారు. తెలుగుదేశం పార్టీ అభ్యున్నతి కోసం, తెలుగు ప్రొఫెషనల్ వింగ్ అభివృద్ధి కోసం విశేష కృషి చేశారని గుర్తు చేశారు. ప్రొఫెషనల్ వింగ్ లో పవన్ చురుగ్గా పాల్గొన్నాడని, ఆయన మరణ వార్తను జీర్ణించుకోలేకపోతున్నట్లు వెల్లడించారు. పవన్ మృతి కుటుంబ సభ్యులకు, తెలుగుదేశం పార్టీకి తీరని లోటు, పవన్ ఆత్మకు శాంతి కలగాలని,ఆయన కుటుంబ సభ్యులకు పార్టీ అండగా ఉంటుందన్నారు. మండల టీడీపీ నాయకులు నల్లమనేని రంగయ్య చౌదరి, కనపర్తి నాగేశ్వరరావు, గుదే తారక రామారావు, రాయపాటి సీతయ్య,కొరటాల వంశీకృష్ణ, కోయ సతీష్, నారాయణస్వామి, సింగ్ చంద్రశేఖర్, అప్పారావు, దొడ్డ మహిశ్రీనివాస్, రాజేష్, ప్రగాఢ సానుభూతిని తెలిపారు.

పొగాకు గ్రేడింగ్‌పై అవగాహన

విశాలాంధ్ర - పర్చూరు : స్థానిక రోటరీ క్లబ్ నందు ఆదివారం ప్రభుత్వం వారు మార్క్‌ఫెడ్ ద్వారా పొగాకు కొనుగోలు కొనసాగుతున్న సమయంలో గ్రేడింగ్ విధానం పై అధికారులకు అవగాహన కార్యక్రమం నిర్వహించడం జరిగింది. అసలు నాణ్యతలేని పొగాకును రైతులు కొనుగోలు కేంద్రం వరకు తీసుకురావడం వల్ల ఎక్కువ పొగాకు చెక్కులు కొనుగోలు జరగకుండా తిరిగి వెనక్కి పంపించడం జరుగుతుంది. ఇలా వెనక్కి పంపించడంతో రైతులు నష్ట పోతున్నారని, అలా జరగకుండా ఉండాలంటే రైతులు నాణ్యమైన పొగాకు మాత్రమే కొనుగోలు కేంద్రానికి తీసుకెళ్లాలని తెలియజేశారు. అలాగే రైతులు పండుగల ఆకు, పచ్చగుల్లాకు, బోగులు ఆకు, పనిరాని ఆకు, బూజు పట్టిన ఆకు, పాడైపోయిన ఆకులు, తేమ ఎక్కువగా ఉన్న ఆకులు తీసుకురాకూడదని, అలాంటి ఆకులు ఉన్న చెక్కులను తిరిగి వెనక్కి పంపించడం జరుగుతుందని తెలియజేశారు.

కార్యక్రమంలో జిల్లా వ్యవసాయ అధికారి సుబ్రహ్మణ్యేశ్వర రావు, అడిషనల్ కలెక్టర్ లవన్న, మార్క్‌ఫెడ్ ప్రాజెక్టు మేనేజర్ రమేష్ , అసిస్టెంట్ ప్రాజెక్ట్ మేనేజర్ సుబ్రహ్మణ్యం, జిల్లా మేనేజర్ కరుణశ్రీ, ఏడీఏలు, ఎంఏవోలు, వీఏఏలు, పొగాకు బయ్యర్లు పాల్గొన్నారు.

పుస్తక పఠనం చిన్నారులకు మేలు

విశాలాంధ్ర - సంతమాగులూరు : గ్రంథాలయాల్లో పుస్తక పఠనంతో పిల్లలకు జ్ఞానం పెంపొందించేందుకు ఉపయుక్తంగా పనిచేస్తున్నాయని గ్రంథపాలకుడు బాదం విజయభాస్కర్ రెడ్డి అన్నారు. సంతమాగులూరు శాఖ గ్రంథాలయంలో ఆదివారం చదవడం మాకిష్టం కార్యక్రమం నిర్వహించారు. గ్రంథపాలకుడు అధ్యక్షతన బాలబాలికలకు కావాల్సిన పుస్తకాలు, వివిధ రకాల ఆట వస్తువులు అందుబాటులో ఉంచారు. జనరల్ నాలెడ్జ్, చందమామ కథలు, ఆధ్యాత్మిక విషయాలకు సంబంధించిన పుస్తకాలను పఠనం చేయించారు. లైబ్రరీకి పిల్లలను తప్పనిసరిగా పంపించాలని తల్లిదండ్రులను ఆయన కోరారు.

బాల్య వివాహాలను ప్రోత్సహించటం నేరం

విశాలాంధ్ర - రేపల్లె : బాల్య వివాహాలను ప్రోత్సహించటం నేరమని బలవంతంగా కుటుంబ పెద్దలు మైనర్ బాలికలకు వివాహాలు చేస్తే చట్టపరమైన చర్యలు తీసుకుంటుందని రేపల్లె మండల లీగల్ సర్వీసెస్ అథారిటీ సభ్యులు తెలిపారు. పారా లీగల్ వాలంటీర్లు చెన్ను నాగమల్లేశ్వరరావు,సయ్యద్ తాహెర్ అహ్మద్, సామాజిక కార్యకర్త స్వామి నారాయణమూర్తి పట్టణంలోని మార్కెట్ యార్డు దగ్గర గల ప్రభుత్వ సాంఘిక సంక్షేమ బాలికల వసతి గృహం నందు రేపల్లె మండల న్యాయ సేవ అధికార సంస్థ ఆధ్వర్యంలో ఉచిత న్యాయవిజ్ఞాన సదస్సు నిర్వహించారు. మైనర్ల లైంగిక వేధింపులు, ఫోక్సో చట్టం, బాల్య వివాహ నిరోధక చట్టం వాటి చట్టాలపై అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో హాస్టల్ వార్డెన్ నిర్మల, హాస్టల్ సిబ్బంది, హాస్టల్ బాలికలు పాల్గొన్నారు.

రాష్ట్రస్థాయి కత్తి సాములో విద్యార్థుల ప్రతిభ

విశాలాంధ్ర - చెరుకుపల్లి : రాష్ట్రస్థాయి ఫెన్సింగ్ (కత్తి సాము) పోటీలలో చెరుకుపల్లి కి చెందిన జై హనుమాన్ స్పోర్ట్స్ అకాడమీ విద్యార్థులు సత్తా చాటారు. ఫెన్సింగ్ అసోసియేషన్ ఆఫ్ ఆంధ్ర ప్రదేశ్ ఆధ్వర్యంలో భీమవరం లో ఈనెల 30 తేదీన జరిగిన అండర్-17 కత్తి సాము ఛాంపియన్షిప్ 2025-26 పోటీలలో హనుమాన్ స్పోర్ట్స్ అకాడమీ క్రీడాకారులు పలు విభాగాలలో పతకాలు సాధించారు. గ్రూపు విభాగం లో మొదటి స్థానంలో హీరజ్ సాయి (గోల్డ్ మెడల్) సాధించారు. ఈ పి ఈఈ విభాగంలో మూడో స్థానంలో బర్మా భవ్య శ్రీ, మొహమాటం జ్యోతిర్మయి, రజిత పతకాన్ని సాధించారు. విజేతలను డిస్ట్రిక్ స్పోర్ట్స్ అథారిటీ ఆఫీసర్, జై హనుమాన్ స్పోర్ట్స్ అకాడమీ కోచ్ ఎస్.నాంచారయ్య అభినందించారు.

పెనుమూడి కృష్ణా నదికి పోటెత్తిన వరద

విశాలాంధ్ర - రేపల్లె : పెనుమూడి కృష్ణా నదికి 5 లక్షల క్యూసెక్కుల వరద ప్రకాశం బ్యారేజీ నుండి దిగువకు వదలడంతో పెనుమూడి కృష్ణానది పరివాహక ప్రాంతం వరద నీటితో ప్రవహిస్తోంది. మత్స్యకారులు చేపల వేటకు వెళ్లరాదని, నది లోతట్టు ప్రాంతంలో నివసించే మత్స్యకార కుటుంబాలు సురక్షిత ప్రాంతానికి రావాలని రేపల్లె తహసీల్దార్ మోర్ల శ్రీనివాసరావు, రేపల్లె సీఐ మల్లికార్జునరావు, రెవెన్యూ సిబ్బందితో సహా పెనుమూడి కృష్ణానది ప్రాంతంలో తిరుగుతూ మత్స్యకారులను అప్రమత్తం చేశారు.

యువకుడిని రక్షించిన గజ ఈతగాళ్లు

విశాలాంధ్ర - బాపట్ల రూరల్ : బాపట్ల మండలం అడివి పంచాయతీలోని సూర్యలంక సముద్రతీరంలో ఆదివారం ఓ యువకుడిని పోలీసులు కాపాడారు. సముద్ర స్నానానికి వచ్చిన యువకుడు ప్రమాద వశాత్తు అలల ఉద్ధృతికి కొట్టుకుపోతుండగా, అప్రమత్తమైన మెరైన్ పోలీసులు, గజ ఈతగాళ్ల సహాయంతో అతడిని ఒడ్డుకు చేర్చారు. ప్రాథమిక చికిత్స అనంతరం యువకుడిని స్థానిక ఆసుపత్రికి తరలించారు. ఈ ఘటనకు సంబంధించి మరిన్ని వివరాలు తెలియాల్సి ఉంది.

తెలుగు సాహిత్యంపై చెరగని

సంతకం మహాకవి శ్రీశ్రీ కవిత్వం

విశాలాంధ్ర-గుంటూరు సిటీ: సమానత్వపు పరిమళాలు గుబాళించేలా, మానవత్వం విరాజిల్లేలా మహాకవి శ్రీశ్రీ కవిత్వం నేటికీ స్ఫూర్తిదాయకంగా నిలుస్తుందని కేంద్ర సాహిత్య అవార్డు గ్రహీత పాపినేని శివశంకర్ అన్నారు. శాసనమండలి మాజీ సభ్యులు కె ఎస్ లక్ష్మణరావు అధ్యక్షతన ఆదివారం బ్రాడీపేటలోని గుర్రం జాషువా విజ్ఞాన కేంద్రం ఆధ్వర్యంలో శ్రీశ్రీ మహాప్రస్థానం 75వ వార్షికోత్సవ సభ జరిగింది. ముఖ్య వక్తగా హాజరైన శివశంకర్ ప్రసంగిస్తూ సమాజంలో నెలకొన్న పేదరికం, నిరుద్యోగం, ఆకలి వంటి సమస్యలపై అత్యంత ఆవేదనకు గురైన శ్రీశ్రీ తన కవిత్వపు బావుటాను ఎగుర వేశారని అన్నారు. 'మరో ప్రపంచం పిలిచింది', 'నేను సైతం ప్రపంచానికి సమిధనొక్కటి ఆహుతినిచ్చాను' అంటూ తన రచనా సంపుటాలతో శ్రీశ్రీ గర్జించారని అన్నారు. యుగ యుగాల సాహిత్యంలో తనదైన శైలిలో అభ్యుదయ భావనలను నింపి అత్యంత సులువైన, సున్నితమైన సాహిత్యంతో నవ సమాజపు నిర్మాణం వైపు కొత్త ఆశలు చిగురింపచేశారని అన్నారు. విప్లవ రచయితల సంఘం రాష్ట్ర నాయకులు సి.ఎస్.ఆర్ ప్రసాద్ మాట్లాడుతూ శ్రీశ్రీ అందరి బాధను తన కవిత్వంలో పలికించి, తెలుగు సాహిత్యానికి చక్కటి వన్నె తెచ్చారన్నారు. ఈ సందర్భంగా 'శ్రీశ్రీ సాహిత్యం-నేటి ప్రాధాన్యత' అనే అంశంపై నగరంలోని వివిధ కళాశాలల్లో వ్యాసరచన పోటీలను నిర్వహించారు. అభ్యుదయ రచయితల సంఘం జాతీయ అధ్యక్షులు పెనుగొండ లక్ష్మీ నారాయణ ఈ పోటీల్లోని విజేతలకు బహుమతు లను అందజేశారు. ఎమ్.వి.ఎస్ మెమోరియల్ స్కూల్ విద్యార్థులు శ్రీశ్రీ మహా ప్రస్థానంలోని పలు స్ఫూర్తిదాయక కవితలను ఈ సభలో చదివి వినిపించారు. విజ్ఞాన కేంద్రం కార్యక్రమాల కమిటీ కన్వీనర్ ఎన్.భావన్నారాయణ, కావు శ్రీనివాస్, ప్రొఫెసర్ ఎన్.వేణు గోపాలరావు, ఎమ్.హనుమంతరావు, ఎల్.ఎస్.భారవి, అవధానుల హరి, వి.వి.కే.సురేష్, ఉదయ భాస్కర్, సదాశివరావు, జి.వెంకట్రావు, కె.శ్రీనివాస పాల్గొన్నారు.

పోలీస్ శాఖకు సేవలు అభినందనీయం

ఎస్పీ తుషార్ డూడి

విశాలాంధ్ర - బాపట్ల : సుదీర్ఘకాలం పాటు పోలీస్ శాఖకు సేవలు అందించడం అభినందనీయమని జిల్లా ఎస్పీ తుషార్ డూడి కొనియాడారు. బాపట్ల జిల్లా పిజిఆర్ఎస్ సెల్‌లో ఎస్.ఐ గా విధులు నిర్వహించిన డి.వి.డేవిడ్, స్పెషల్ బ్రాంచ్ విభాగంలో హెడ్ కానిస్టేబుల్‌గా పనిచేసిన ఎన్.రామకోటేశ్వరరావు లు ఉద్యోగ విరమణ పొందారు. ఆదివారం స్థానిక పోలీస్ ప్రధాన కార్యాలయంలో జిల్లా ఎస్పీ వారికి, వారి కుటుంబ సభ్యుల సమక్షంలో పూలమాల వేసి, దుశ్శాలువా కప్పి ఘనంగా సన్మానించి ఆత్మీయంగా వీడ్కోలు పలికారు. పిజిఆర్ఎస్ సెల్‌లో ఎస్.ఐగా విధులు నిర్వహించిన డి.వి. డేవిడ్ 1983 సంవత్సరంలో కానిస్టేబుల్‌గా పోలీస్ శాఖలో ప్రవేశించారు. ఉమ్మడి ప్రకాశం జిల్లాలో అనేక పోలీస్ స్టేషన్‌లలో సమర్థవంతంగా సేవలు అందించారు. కానిస్టేబుల్ స్థాయి నుండి పదోన్నతులు పొంది, చివరిగా ఎస్.ఐగా పనిచేశారు. 43 సంవత్సరాల పాటు పోలీస్ శాఖకు విశేష సేవలు అందించి పదవీ విరమణ పొందారు. బాపట్ల జిల్లా స్పెషల్ బ్రాంచ్ విభాగంలో హెడ్ కానిస్టేబుల్‌గా పనిచేసిన ఎన్.రామకోటేశ్వరరావు 1987 సంవత్సరంలో కానిస్టేబుల్‌గా పోలీస్ శాఖలో చేరారు. ఉమ్మడి ప్రకాశం జిల్లాలో అనేక పోలీస్ స్టేషన్‌లలో సేవలందించారు. కానిస్టేబుల్ స్థాయి నుండి పదోన్నతి పొంది హెడ్ కానిస్టేబుల్‌గా విధులు నిర్వహించారు. 39 సంవత్సరాల పాటు పోలీస్ శాఖలో విశేష సేవలు అందించి పదవీ విరమణ పొందారు. ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ మాట్లాడుతూ ఇతర ప్రభుత్వ ఉద్యోగాలతో పోలిస్తే పోలీస్ శాఖ విధులు భిన్నంగా, ఒత్తిడితో కూడుకొని ఉంటాయన్నారు. 24 గంటలు అప్రమత్తంగా ఉంటూ ప్రజలకు భద్రత కల్పించవలసిన గొప్ప బాధ్యత పోలీస్ శాఖపై ఉంటుందని తెలిపారు. ప్రజలకు నేరుగా సేవలు అందించడం పోలీస్ ఉద్యోగంతోనే సాధ్యమని, అలాంటి బాధ్యతాయుతమైన ఉద్యోగంలో చేరడం గొప్ప అదృష్టమన్నారు. సుదీర్ఘకాలం పాటు విశేష సేవలు అందించి పదవీ విరమణ పొందడం అభినందనీయమని కొనియాడారు. సహకారం అందించిన కుటుంబ సభ్యులకు కృతజ్ఞతలు తెలిపారు. పోలీస్ శాఖలో విశేష సేవలు అందించి పదవీ విరమణ పొందుతున్న వారిని ఘనంగా సన్మానించే అవకాశం రావడం గౌరవంగా భావి స్తున్నానని తెలిపారు. పదవీ విరమణ తరువాత కుటుంబ సభ్యులతో సంతోషంగా, ఆరోగ్యంపై దృష్టి సారిస్తూ ఆహ్లాదకరంగా గడపాలని ఆకాంక్షించారు. పదవీ విరమణ పొందిన తర్వాత కూడా జిల్లా పోలీస్ శాఖ ఎల్లప్పుడూ అండగా ఉంటుందని, ఎటువంటి సమస్యలు వచ్చినా నేరుగా వచ్చి తెలియజేయవచ్చునని జిల్లా ఎస్పీ భరోసా ఇచ్చారు. కార్యక్రమంలో జిల్లా ఎస్పీతో పాటు ఏఆర్ డీఎస్పీ పి. విజయసారథి, వెల్ఫేర్ ఆర్.ఐ. మౌలిద్దీన్, ఇతర పోలీస్ అధికారులు, సిబ్బంది, పదవీ విరమణ పొందిన పోలీస్ సిబ్బంది వారి కుటుంబ సభ్యులు పాల్గొన్నారు.

సైక్లింగ్‌తో శారీరక దృఢత్వం: ఎస్పీ

విశాలాంధ్ర-గుంటూరు కలెక్టరేట్ : సైక్లింగ్‌తో శారీరక దృఢత్వం పెంపొందుతుందని గుంటూరు జిల్లా ఎస్పీ సతీష్ కుమార్ అన్నారు. పోలీసుల ఆధ్వర్యంలో ఆదివారం 'ఫిట్ ఇండియా-సండేస్ ఆన్ సైకిల్ ర్యాలీ విత్ డిస్ట్రిక్ట్ పోలీస్ ఫోర్సెస్' కార్యక్రమాన్ని ఉత్సాహంగా నిర్వహించారు. జిల్లా ఎస్పీ సతీష్ కుమార్ సాన్నిధ్యంలో అదనపు ఎస్పీ(ఏఆర్) ఏ.హనుమంతు జెండా ఊపి ర్యాలీ ప్రారంభించారు. ఈ ర్యాలీ జిల్లా పోలీస్ కార్యాలయం నుంచి ప్రారంభమై ఎంటీబీ సెంటర్ వరకు వెళ్లి తిరిగి పోలీస్ కార్యాలయానికి చేరింది. ఎస్పీతో పాటు పెద్దఎత్తున పోలీస్ అధికారులు, సిబ్బంది సైకిళ్లపై పాల్గొని ప్రజల్లో ఆరోగ్యంపై అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ పోలీస్ సిబ్బందిలో శారీరక దృఢత్వం పెంపొందించడం, రోజువారీ విధుల్లో చురుకుదనం, మానసిక ఉల్లాసం పెంచడం, ఆరోగ్యకర జీవన విధానం ద్వారా ప్రజలకు సమర్థవంతమైన సేవలు అందించడం, ఆరోగ్యకర పోలీస్-భద్రత గల సమాజం అనే సందేశాన్ని ప్రజల్లో వ్యాప్తి చేయడం ర్యాలీ ముఖ్య ఉద్దేశమని అన్నారు. శాంతి భద్రతల పరిరక్షణ కోసం ఎల్లప్పుడూ సిద్ధంగా ఉండే పోలీస్ దళం ఆరోగ్యంగా, దృఢంగా ఉండటం అత్యంత అవసరమని, ఫిట్ ఇండియా కార్యక్రమం పోలీస్ సిబ్బందిలో చురుకుదనం, ఆరోగ్య స్ఫూర్తి పెంపొందించి, ప్రజలకు మరింత సమర్థవంతమైన సేవలందించేలా చేస్తుందన్నారు. పోలీస్ సిబ్బంది క్రమం తప్పకుండా వ్యాయామం, క్రీడలు, సైక్లింగ్ వంటి ఆరోగ్యకర కార్యకలాపాలను అలవర్చుకోవాలని ఎస్పీ అన్నారు. జిల్లా పోలీస్ అధికారులు, సిబ్బంది ర్యాలీలో పాల్గొని ప్రజలకు ఫిట్‌నెస్ ప్రాముఖ్యతను తెలియజేశారు. ఈ ర్యాలీలో డీఎస్పీలు అరవింద్, శివాజీ రాజు, ఏడుకొండల రెడ్డి, ఎస్పి సీఐ అలహరి శ్రీనివాస్ పాల్గొన్నారు.

సమాజ సేవకు

ముందుకు రావడం అభినందనీయం

విశాలాంధ్ర-గుంటూరు కలెక్టరేట్ : నిరుపేదలకు అందే చిరుసాయం వారి జీవితాలకు ఆధారంగా నిలుస్తుందని గుంటూరు తూర్పు ఎమ్మెల్యే, అసెంబ్లీ మైనారిటీస్ కమిటీ చైర్మన్ నసీర్ అన్నారు. ఆదివారం గుంటూరు నగరం డీఎస్ నగర్‌లో ఎమ్మెల్యే నసీర్ చేతులమీదుగా వీధి వ్యాపారులకు తోపుడు బండ్లు, విద్యార్థులకు ఆర్థికసాయం అందజేశారు. మాజీ కార్పొరేటర్ మాలకొండయ్య సహకారంతో ఒక్కొక్క తోపుడు బండి రూ.10 వేలు, ఇస్త్రీ బండి రూ.15 వేలతో సమకూర్చారు. వీటిని లబ్దిదారులకు అందించిన ఎమ్మెల్యే నసీర్ మాట్లాడుతూ చిరు వ్యాపారులకు తోపుడు బండ్ల ద్వారా వారి జీవనం సాఫీగా కొనసాగుతుందని తెలిపారు. పేదలకు తన వంతు సాయం అందించాలనే మంచి గుణం కలిగి ఉండటం అభినందనీయమన్నారు. గుంటూరు నగరంలో వీధి వ్యాపారులను ప్రోత్సహించేందుకు ప్రణాళికబద్ధంగా చర్యలు తీసుకుంటున్నామని చెప్పారు. పీ4 కార్యక్ర మం ద్వారా అన్ని వర్గాల ప్రజలను ఆదుకునేందుకు ప్రభుత్వం కృషి చేస్తోందన్నారు. సాయాన్ని అందు కున్న వీధి వ్యాపారులు, విద్యార్థులు సద్వినియోగం చేసుకోవాలని అన్నారు. వేమూల శ్రీను, చల్లా ఆంజనేయ ప్రసాద్, వహీద్, వాకా వీరారెడ్డి, రవి, అర్జున్, మునలయ్య, నరేంద్ర, అచ్చి కిరణ్ తదితరులు పాల్గొన్నారు.

రూ.2,75,116లు పలికిన లడ్డు

విశాలాంధ్ర-తాడేపల్లి : వినాయక చవితి ఉత్సవాలలో భాగంగా ఐదవ రోజు అయిన ఆదివారం ఎంటీఎంసీ పరిధిలోని కుంచన పల్లిలో ఫ్రెండ్లీ గణేష్ కమిటీ ఆధ్వర్యంలో మూడు వేల మందికి భక్తులకు అన్నదానం నిర్వహించారు. ముందుగా భక్తులు పాల్గొని గణేశుని దర్శించుకొని తీర్థప్రసాదాలు స్వీకరించారు. అనంతరం నిర్వహించిన లడ్డు వేలం పాటలో లడ్డును రూ. 2,75,116లకు గ్రామానికి చెందిన చుక్క మధు చేజిక్కించుకున్నారు. ఈ కార్యక్రమంలో అమరా సుబ్బారావు, కానుగోలు కోటేశ్వరరావు, మేకల రాజా, బొడ్డు మహేంద్ర, కొవ్వూరి సురేష్, గద్దం మురళీకృష్ణ, తోటకూర ప్రవీణ్, నిర్వాహకులు ముత్యాల శ్రీనివాసరావు, పూల పవన్ కుమార్, వడ్లమాను రాంబాబు, జవ్వాజి సత్యనారాయణ, ఎనుముల అర్జునరావు, చుక్క మధు సాంబశివరావు, గ్రామ పెద్దలు, మహిళలు పెద్దఎత్తున పాల్గొన్నారు.

నిమజ్జనానికి గణేష్ విగ్రహాలు

విశాలాంధ్ర-తాడికొండ: పూజలు అందుకున్న గణేష్ విగ్రహాలు నిమజ్జనానికి తరలి వెళుతున్నాయి. ఆదివారం సెలవు దినం కావడంతో అధిక సంఖ్యలో పూజలు, అన్నదానం, ఊరేగింపులు పూర్తిచేసుకుని విగ్రహాలు నిమజ్జనానికి తరలివెళ్లాయి. నగరంలోని అనేక ప్రాంతాల నుండి అమరావతి వెళుతుండగా, తాడికొండ పరిసర ప్రాంతాల నుండి రాయపూడి గ్రామానికి విగ్రహాలు నిమజ్జనానికి వెళ్లాయి.

విద్యుత్ బిల్లులు సకాలంలో చెల్లించాలి

విశాలాంధ్ర-దాచేపల్లి : విద్యుత్ బిల్లులు సకాలంలో చెల్లించాలని మాచర్ల ఈఈ సింగయ్య వినియోగదారులను కోరారు. ఆదివారం నారాయణపురంలోని కార్యాలయంలో సిబ్బందితో విద్యుత్ బిల్లుల వసూళ్ళపై సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా ఈఈ మాట్లాడుతూ వినియోగదారులు తమ ఇళ్ళు, దుకాణాలకు చెందిన కరెంటు బిల్లులను ప్రతి నెలా బకాయి లేకుండా చెల్లించాలని కోరారు. అదేవిధంగా అధికారులు, ఉద్యోగులు కూడా నెల వారీ వసూళ్ళతో పాటు పేరుకుపోయిన బకాయిలపై కూడా దృష్టి సారించాలన్నారు. నూరు శాతం వసూళ్ళకు అనుగుణంగా పనిచేయాలని సూచించారు. ఈ సమావేశంలో ఏఏఓ సందీప్ కుమార్, జేఏఓ ఆశీర్వాదం, డీఈఈ వీరేశ్వరరావు, ఏఈలు భగవాన్, దండా నాగేశ్వరరావు, సబ్ ఇంజినీర్ వసంతలక్ష్మీ తదితరులు పాల్గొన్నారు.

సీపీఐ నేత ఉట్ల సాంబయ్య మృతి

విశాలాంధ్ర-చిలకలూరి పేట: నిబద్ధత గల సీపీఐ సీనియర్ నాయకుడు ఉట్ల సాంబయ్య(72) మృతి పార్టీకి తీరని లోటని సీపీఐ ఏరియా కార్యదర్శి తాళ్లూరి బాబురావు అన్నారు. మండలంలోని వేలూరు గ్రామంలో ఆయన అనారోగ్యంతో మృతి చెందారు. సమాచారం తెలుసుకున్న బాబురావు పార్టీ నాయకులతో కలసి భౌతికకాయంపై ఎర్ర జెండా కప్పి, నివాళులు అర్పించారు. కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతిని తెలిపారు. కార్యక్రమంలో సీపీఐ ఏరియా సహాయ కార్యదర్శి బొంతా ధనరాజ్,వేలూరు గ్రామ కార్యదర్శి ఏలికా శ్రీనివాసరావు, ఉట్ల వెంకటేశ్వర్లు,సయ్యద్ నానా,గ్రామ సీపీఐ నాయకులు తదితరులు ఉన్నారు. సమాచారం తెలుసుకున్న ఎమ్మెల్సీ మర్రి రాజశేఖర్ భౌతిక కాయాన్ని సందర్శించి నివాళులు అర్పించారు.

ఎంఎస్ పేట పాఠశాలలో ఉద్యోగ విరమణ సభ

విశాలాంధ్ర-దాచేపల్లి : నగర పంచాయతీ పరిధిలోని ఎంఎస్ పేట ప్రాథమిక పాఠశాలలో ప్రధానోపాధ్యాయుడు పప్పుల పెరల్సన్ ఉద్యోగ విరమణ చేశా రు. ఈ సందర్భంగా శనివారం ఏర్పాటు చేసిన వీడ్కోలు సభలో ఆయనకు ఉపాధ్యాయ బృందం ఆత్మీయ సత్కారం చేశారు. అనంతరం ఆయన అందరికీ కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎంఈఓ పినాకపాణి, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

జనసేనలోనే కష్టపడే ప్రతి కార్యకర్తకు గుర్తింపు

విశాలాంధ్ర-చిలకలూరిపేట: పార్టీ కోసం నిస్వార్ధంగా కష్టపడే ప్రతి కార్యకర్తకు గుర్తింపు.. భవిష్యత్తు తరాలకు బలమైన నాయకత్వం అందించే వ్యూహం.. నిరంతరం పార్టీ కోసం పని చేసే వారికి భద్రత జనసేన పార్టీ ద్వారానే సాధ్యమని ఆ పార్టీ రాష్ట్ర కో-కన్వీనర్ పెంటేల బాలాజి అన్నారు. కార్యకర్తలతో 'సేనతో సేనాని' పేరిట జనసేన పార్టీ ఏర్పాటు చేసిన విస్తృతస్థాయి సమావేశానికి హాజరైన బాలాజి ఆదివారం విలేకర్లతో మాట్లాడుతూ సగటు మనిషి కోపం, ఆవేశం, ఆక్రోశాల నుంచి ఉద్భవించిన జనసేన పార్టీ రానున్న రోజుల్లో జాతీయ పార్టీగా ఎదగనున్నదని చెప్పారు. రాజకీయాల్లో సిద్ధాంత బలంతోపాటు వాటిని సంపూర్ణంగా నమ్మి అమలు చేసే శక్తి ఉండాలని, అటువంటి శక్తి జనసేన పార్టీ అధినేత పవన్‌కళ్యాణ్‌కు ఉంది కాబట్టే ప్రపంచవ్యాప్తంగా అభిమానులను సంపాదించుకోగలిగారని బాలాజి వెల్లడించారు.జనసేన పార్టీ కార్యకర్తలు,వీర మహిళలు పార్టీ కోసం అనేక రకాలుగా శ్రమిస్తూ, అధి నాయకుడు పవన్ కళ్యాణ్ సంకల్పాన్ని ప్రజలకు చేరవేస్తున్నారని. అటువంటి కార్యకర్తల శ్రేయస్సు కోసం అనేక సంక్షేమ పథకాలు అందజేస్తున్న ఘనత పవన్‌కళ్యాణ్‌కే దక్కుతుందన్నారు. జనసేన భావజాలంతో కార్యకర్తలు బలపడి, భావి భారత నిర్మాణంలో భాగస్వాములు కావాలని పిలుపు నిచ్చారు.

పల్నాడు జిల్లాకు గుర్రం జాషువా పేరు పెట్టాలి

గుర్రం జాషువా జిల్లా సాధన కమిటీ డిమాండ్

విశాలాంధ్ర-నరసరావుపేట : పల్నాడు జిల్లాకు ప్రసిద్ధ తెలుగు కవి, సామాజిక సంస్కర్త గుర్రం జాషువా పేరు పెట్టాలని కోరుతూ ఆదివారం పట్టణంలోని ఇండియన్ మెడికల్ అసోసియేషన్ హాల్‌లో పల్నాడు గుర్రం జాషువా జిల్లా సాధన సమితి, పల్నాడు జిల్లా బలహీన వర్గాల ఐక్యవేదిక, బీసీ సంక్షేమ సంఘాల ఆధ్వర్యంలో రౌండ్ టేబుల్ సమావేశం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి నరసరావుపేట ఎమ్మెల్యే డాక్టర్ చదలవాడ అరవింద్ బాబు ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. మాజీ ఎమ్మెల్సీ జంగా కృష్ణమూర్తి, మాజీ మంత్రి డొక్కా మాణిక్య వరప్రసాద్‌లు ఈ సమావేశంలో పాల్గొని మాట్లాడారు. ఎమ్మెల్యే డాక్టర్ చదలవాడ అరవింద బాబు మాట్లాడుతూ గుర్రం జాషువా సాధారణ కవి కాదు, ఒక గొప్ప సామాజిక సంస్కర్త. ఆయన రచనలు జాతి వివక్ష, అసమానతలు, దళితుల బాధలను శక్తివంతంగా చిత్రీకరించి, సమాజంలో మార్పు తీసుకురావడానికి ప్రేరణనిచ్చాయన్నారు. ఉదాహరణకు, 'గబ్బిలం' మహాకావ్యం ఆలయాల్లో జాతి భేదాలని అద్భుతంగా వివరిస్తూ, కాళిదాసు 'మేఘదూతం' స్థాయి దళిత ఉత్తమత్వాన్ని చూపిస్తుంది. 'కృష్ణ చరిత్ర' వంటి రచనలు సాహిత్య అకాడమీ అవార్డు పొంది, బలహీన వర్గాల జీవితాలను కవిత్వంగా మార్చాయి. ప్రతిఒక్కరూ గుర్రం జాషువా గురించి తెలుసుకోవాలి. అటు వంటి మహాకవి పల్నాడు జిల్లాలోని వినుకొండ నియోజకవర్గానికి చెందినవాడు, ఈ ప్రాంత ప్రజలకు గర్వకారణం. తప్పనిసరిగా పల్నాడు జిల్లాకు 'గుర్రం జాషువా జిల్లా'గా నామకరణం చేయడం చాలా అవసరమని అన్నారు. ప్రస్తుత సమాజంలో కులం, మతం, ధనం వెంట పరుగులు పెడుతున్న మనుషుల గురించి కూడా విమర్శించారు. అభ్యుదయ భావాలు కలిగి, కులం-మతాలకు తీతంగా బడుగు, బలహీన వర్గాల అందరూ సామాజిక చైతన్యం పొందాలి. సైన్స్ అండ్ టెక్నాలజీ పెరిగిన నేటి కాలంలో కూడా కులం-మతం వెంట పరిగెరటం మంచిది కాదని సూచించారు. సమావేశంలో పాల్గొన్న మాజీ నాయకులు కూడా గుర్రం జాషువా సాహిత్యం సామాజిక సామరస్యానికి, దళితత ఉద్యమానికి చేసిన సేవలను ప్రశంసిస్తూ, జిల్లా పేరు మార్పుకు మద్దతు తెలిపారు. ఈ కార్యక్రమం ద్వారా గుర్రం జాషువా ఆదర్శాలను ప్రచారం చేసి, జిల్లా నామకరణానికి ప్రభుత్వాన్ని ఆకర్షించాలని సమితి నాయకులు పిలుపునిచ్చారు.

'సెప్టెంబర్1 మరో చరిత్రాత్మక రోజుగా నిలవనుంది'

విశాలాంధ్ర-పిడుగురాళ్ల : సెప్టెంబర్ 1వ తేదీ టీడీపీకి, గురజాల నియోజకవర్గానికి ఎంతో శుభసూచకమైన రోజని, అదే రోజున స్త్రీ శక్తి విజయోత్సవ సభను నిర్వహిస్తున్నట్లు ఎమ్మెల్యే యరపతినేని శ్రీనివాసరావు తెలిపారు. పట్టణంలోని జానపాడు రోడ్డులో 20 వేల మందికి పైగా మహిళలతో స్త్రీ శక్తిని చాటేలా భారీ బహిరంగ సభను ఏర్పాటు చేశామన్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ 2013 సెప్టెంబర్ 1వ తేదీన రాష్ట్ర విభజన నేపథ్యంలో ఆత్మగౌరవ యాత్రను నిర్వహించేందుకు ఎవరు ముందుకు రాని సమయంలో గురజాల నియోజక వర్గ కార్యకర్తలు, ప్రజల ఆశీస్సులతో పొందుగల నుంచి ఆత్మగౌరయాత్ర ప్రారంభ మవడం సాహషోపేత సంఘటనగా నేటికీ సీఎం చంద్రబాబు పలు సందర్భాల్లో ప్రస్తా వించటం గర్వకారణమన్నారు. 1వ తేదీ సోమవారం సాయంత్రం 4 గంటలకు నిర్వహించే స్త్రీ శక్తి విజయోత్సవ సభ చారిత్రాత్మక సభగా నిలిచేలా మహిళలు తరలివచ్చి ఆశీర్వదించాలని ఎమ్మెల్యే కోరారు. సభకు ముఖ్యఅతిథులుగా రాష్ట్ర 2o మంత్రి వంగలపూడి అనిత, పల్నాడు జిల్లా ఇన్‌చార్జ్ మంత్రి గొట్టిపాటి రవికుమార్, ఎంపీలు బైరెడ్డి శబరి(నంద్యాల) లావు శ్రీకృష్ణదేవరాయలు, గుంటూరు పశ్చిమ ఎమ్మెల్యే గల్లా మాధవి పలువురు ప్రముఖులు హాజరవుతారన్నారు. ప్రతి కార్యకర్త, నాయకుడు సమన్వయంతో పనిచేసి సభను విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. మున్సిపల్ చైర్మన్ కొత్త వెంకట సుబ్బారావు, యువనేత యరపతినేని నిఖిల్, నాగార్జునసాగర్ ప్రాజెక్టు కమిటీ చైర్మన్ పులుకూరి కాంతారావు, కూటమి నాయకులు పాల్గొన్నారు.

కవి కమలా రామ్‌కు 'తెలుగు తేజం అవార్డు'

విశాలాంధ్ర - వినుకొండ : అంతర్జాతీయ సంస్థ శ్రీ శ్రీ కళావేదిక వ్యవస్థాపక అధ్యక్షులు కత్తిమండ ప్రతాప్, జాతీయ అధ్యక్షురాలు ఈశ్వరి ఆధ్వర్యంలో ప్రతిష్టాత్మకమైన ' తెలుగు తేజం' పురస్కారం వినుకొండ జనవిజ్ఞాన వేదిక అధ్యక్షులు, జాషువా సమాఖ్య గౌరవ అధ్యక్షులు, రచయిత జీ కమలారామ్‌కు అందజేసినట్లు ప్రతాప్ తెలిపారు. ఆదివారం నరసరావుపేటలో నిర్వహించిన తెలుగు భాషోద్యమ పితామహుడు గిడుగు రామ్మూర్తి పంతులు జయంతి ఉత్సవాల సందర్భంగా తెలుగు భాష సంబరాలు కార్యక్రమంలో ఈ అవార్డును అందజేశారు. ఎన్నో ఏళ్లుగా సాహితీ రంగంలో మరియు కళా రంగంలో సేవలు చేస్తున్న రచయితలకు ఈ అవార్డును ప్రకటించినట్లు శ్రీశ్రీ కళా వేదిక జాతీయ ప్రధాన కార్యదర్శి టి పార్థసారథి తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా అధ్యక్షురాలు శాంతి బాయితో పాటు తదితరులు పాల్గొన్నారు.

వినాయక మండపాల వద్ద జీవీ పూజలు

విశాలాంధ్ర - వినుకొండ : వినాయక నవరాత్రుల ఉత్సవాల్లో భాగంగా ప్రభుత్వ చీఫ్ విప్ జీవీ ఆంజనేయులు ఆదివారం పట్టణంలోని పలు వినాయక మండపాలను సందర్శించి పూజా కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా జీవి మాట్లాడుతూ ప్రజలందరూ ఆయురారోగ్యాలతో, సుఖ సంతోషాలతో వర్ధిల్లాలని స్వామివారి ప్రార్థించారు. అనంతరం విగ్రహ కమిటీ వారు ఏర్పాటు చేసిన అన్నదాన కార్యక్రమాలను ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

కవి మాన్ సింగ్ నాయక్ పురస్కారం

విశాలాంధ్ర-కారంపూడి : స్థానిక మండల పరిషత్ ప్రాథమిక పాఠశాల (మెయిన్) ఉపాధ్యాయుడిగా విధులు నిర్వహిస్తున్న ప్రముఖ బాలసాహితీవేత్త, కవి, రచయిత బి మాన్ సింగ్ నాయక్ ప్రతిష్టాత్మకమైన తెలుగు తేజం పురస్కారం అందుకున్నారు. నరసరావుపేట పట్టణంలోని భువన చంద్ర టౌన్‌హాల్‌లో ఆదివారం జరిగిన తెలుగు భాషా దినోత్సవ సభలో అంతర్జాతీయ శ్రీశ్రీ కళావేదిక చైర్మన్ డాక్టర్ కత్తిమండ ప్రతాప్‌కుమార్, శాసన సభ్యులు డాక్టర్ చదలవాడ అరవింద్ బాబు చేతుల మీదుగా ఆయన ఈ అవార్డు స్వీకరించారు. ఈ సందర్భంగా మాన్ సింగ్ నాయక్ సాహిత్య ప్రస్థానాన్ని ప్రశంసిస్తూ వారు మాట్లాడుతూ భాషాభిమానంతో, సాహిత్యసేవతో తెలుగు సాంస్కృతిక స్ఫూర్తిని నేటి తరాలకు చేరవేస్తున్న మాన్ సింగ్ నాయక్ కృషి ప్రశంసనీయం అని పేర్కొన్నారు. పురస్కారం అందుకున్న మాన్ సింగ్ నాయక్‌ను పాఠశాల సిబ్బంది, మండల విద్యాశాఖాధికారులు, సంఘ సభ్యులు, భాషాభిమానులు అభినందించారు.

ఆజాతశత్రువు సాంబశివరావు

విశాలాంధ్ర-అమరావతి : అజాతశత్రువు సాంబశివరావు అని మునుగోడు ప్రాథమిక వ్యవసాయ సహకారం పరపతి సంఘం లిమిటెడ్ చైర్‌పర్సన్ నాగోతు నాగార్జున అన్నారు. మండల పరిధిలోని మునుగోడు కోపరేటివ్ సొసైటీ సీఓ ఉద్యోగ విరమణ ఆదివారం సొసైటీ ఆవరణలో నిర్వహించారు. ఈ సభకు అధ్యక్షునిగా చిరు మామిళ్ల చెవిరీలు వ్యవహరించగా నాగార్జున ముఖ్యఅతిథిగా హాజరై మాట్లాడుతూ సాంబశివ రావు అజాతశత్రువుగా మునుగోడు సొసైటీని అభివృద్ధి పథంలో నడిపించి అధికారులు, ప్రజలు, రైతులు అందరికీ తలలో నాలుకల ఉంటూ సొసైటీకి సేవలు అందించడం అభినందనీయమ న్నారు. సాంబశివరావు చంద్రకళ శేష జీవితాన్ని సుఖసంతోషాలతో ఆయురారోగ్యాలతో ఉండాలని అన్నారు. జీడీసీ బ్యాంకు విశ్రాంతి మేనేజర్ పి.శివన్నారాయణ మాట్లాడుతూ సాంబశివరావు చిన్ననాటి నుంచి కష్టపడి పైకి వచ్చిన వ్యక్తి అని, ఆయన సేవలు మరువలేమని కొనియాడారు. అనంతరం వివిధ శాఖల అధికారులు, ప్రజాప్రతిని ధులు పాల్గొని ప్రసంగించారు. సాంబశివరావు చంద్రకళ దంపతులను మెమెంటోలు, దుశ్శాలువా, పూలమాలలతో సత్కరించారు. ఈ కార్యక్రమంలో కన్యధార వసంతరావు, సీపీఐ కార్యదర్శి మునుగోటి శ్రీనివాసరావు, సింగం భాస్కర్ రెడ్డి, ఎస్కే షరీఫ్, వెంకటేశ్వరరావు, నాగేశ్వరరావు, సొసైటీ సిబ్బంది రాజేశ్వరి, బాజీ, పలువురు అధికారులు, ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు.

విశ్వబ్రాహ్మణుల అభివృద్ధికి కృషి

కార్పొరేషన్ చైర్మన్ పార్వతీ

విశాలాంధ్ర - జె.పంగులూరు : కూటమి ప్రభుత్వం ఆధ్వర్యంలో రాష్ట్రంలోని విశ్వబ్రాహ్మణుల అభివృద్ధికి కృషి చేస్తామని రాష్ట్ర విశ్వబ్రాహ్మణ కార్పొరేషన్ చైర్మన్ కమ్మరి పార్వతి అన్నారు. ఒంగోలు నుండి విజయవాడ వెళ్తున్న మార్గమధ్యంలో జెపంగులూరు మండలంలోని రేణింగవరం వద్ద జిల్లా విశ్వబ్రాహ్మణ సంఘం నాయకులు చైర్మన్ పార్వతీకి ఘన స్వాగతం పలికారు. స్థానిక శ్రీమద్విరాట్ పోతులూరి వీరబ్రహ్మేంద్రస్వామి ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. సంఘ నాయకులు పూసపాటి సాంబశివరావు ఆధ్వర్యంలో రాష్ట్ర కార్పొరేషన్ చైర్మన్‌ను ఘనంగా సన్మానించారు. అనంతరం బాపట్ల, ప్రకాశం జిల్లాల విశ్వబ్రా హ్మణ సంఘ విషయాలపై చర్చించారు. ఈ సందర్భంగా చైర్మన్ కమ్మరి పార్వతి మాట్లాడుతూ కూటమి ద్వారానే విశ్వబ్రాహ్మణుల అభివృద్ధి సాధ్యమని అన్నారు. సెప్టెంబర్ 17 విశ్వకర్మ జయంతిని రాష్ట్రవ్యాప్తంగా ఘనంగా నిర్వహించాలని సూచించారు. ఈ కార్యక్ర మంలో సంఘ నాయకులు సింగరకొండ విశ్వబ్రాహ్మణ సంఘం అధ్యక్షులు దంతనాల కనక రత్నాచారి , కొల్లపూడి సురేష్ బాబు ,కందుకూరి మల్లికార్జున చారి, వినుకొండ వెంకట సుబ్బారావు కొండముది బాపూజీ, ఆంజనేయులు చోడవెంకటేశ్వర్లు పూసపాటి సుధాకర్‌రావు, తక్కెళ్ళపాటి వరప్రసాద్, బుచ్చయ్య ,రావినూతల శ్రీనివాస్, ఆలయ ప్రధా న అర్చకులు పతకమూరి రూప ప్రసన్నాంజ నేయులు, చింతలపూడి వీర బ్రహ్మం, బొగ్గవరపు లక్ష్మి పాల్గొన్నారు .

బాలల రక్షణపై అవగాహన సదస్సు

విశాలాంధ్ర - వేమూరు : బాలల రక్షణ కోసం ప్రభుత్వం చేపడుతున్న కార్యక్రమాలను తెలుసుకోవాల్సిన ఆవశ్యకత ఉందని చైల్డ్ రైట్స్ అడ్వకేసి ఫౌండేషన్ ప్రోగ్రాం మేనేజర్ శ్రీనివాసరావు తెలియజేశారు. ఆదివారం మండలంలోని చావలి ప్రభుత్వ ఎలిమెంటరీ పాఠశాలలో బాలల రక్షణ పై అవగాహన సదస్సు నిర్వహించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బాలలు స్నేహపూరిత వాతావరణం జవాబుదారి యంత్రాంగం పై అవ గాహన ఉండాలన్నారు. సి ఫామ్‌లో ఉన్న 20 అంశాల గురించి వారికి వివరించి,బాలల హక్కుల పరిరక్షణ కోసం ప్రభుత్వ యంత్రాంగంలో మండ ల స్థాయి అధికారులు ఉపాధ్యాయులు కూడా ఉంటారని వివరించారు. విద్యార్థులకు ఆటల పోటీలు నిర్వహించి బహుమతులు అందజేశారు.

రంగవల్లుల విజేతలకు బహుమతుల అందజేత

విశాలాంధ్ర - సంతమాగులూరు : కుందుర్రు గ్రామానికి చెందిన ఎన్నారై మోటుపల్లి హరి ఫౌండర్‌గా ఆంధ్ర అమెరికా అసోసియేషన్ ఏర్పాటు చేశారు. ఆ సేవా సంస్థ సౌజన్యంతో ఈఏడాది సంక్రాంతి పండుగ సందర్భంగా దేశవ్యాప్తంగా రంగవల్లుల పోటీలు ఆన్లైన్ నందు నిర్వహించారు. ఆ పోటీలలో ఉత్తమ ప్రతిభ కనబరిచిన వారిని గుర్తించారు. ఆ సంస్థ ఆర్గనైజేషన్ కోఆర్డినేటర్ ఊట్ల నాగేశ్వరరావు ఆధ్వర్యంలో గుంటూరులోని ఓ ప్రైవేటు కన్వెన్షన్ హాలులో విజేతలకు బహుమతులు ప్రదానం చేశారు. ముఖ్య అతిథిగా మార్కాపురం ఎమ్మెల్యే కందుల నారాయణరెడ్డి హాజరయ్యారు. ఈసందర్భంగా ప్రథమ బహుమతి కింద రూ. 25లక్షలు, ద్వితీయ రూ. 15లక్షలు, తృతీయ రూ. 10లక్షలు, నాలుగో రూ. 5లక్షలు, చతుర్థి రూ. 2లక్షల నగదు బహుమతులను విజేతలకు ఎమ్మెల్యే చేతులు మీదుగా అందజేసి..ప్రత్యేకంగా అభినందించారు.

రూ.1.30లక్షలు పలికిన వినాయక లడ్డూ

విశాలాంధ్ర - సంతమాగులూరు : మక్కెనవారిపాలెంలో గణపతి చేతిలో ఉన్న లడ్డూ ప్రసాదం వేలంపాటకు భక్తులు పోటీ పడ్డారు. గ్రామానికి చెంది న ఏలూరి వీరాంజనేయులు రూ. 1.30లక్షలతో లడ్డూ ప్రసాదం దక్కించు కున్నారు. ప్రసాదాన్ని ప్రజలకు పంచిపెట్టారు.

- పుట్టావారిపాలెంలో రూ.28వేలకు కైవసం

ఫ్రెండ్స్ సర్కిల్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన వినాయక విగ్రహం వద్ద లడ్డూ వేలంపాట నిర్వహించారు. పుట్టావారిపాలేనికి చెందిన దాసబోయిన సాయికుమార్ రూ.28వేలకు లడ్డూ ప్రసాదాన్ని సొంతం చేసుకున్నారు. సంతమాగులూరు మండల సర్పంచుల సంఘం అధ్యక్షుడు సన్నెబోయిన గురుయాదవ్ చేతులు మీదుగా లడ్డూను సాయికుమార్ స్వీకరించారు.

మంచినీటి ట్యాపుల ఏర్పాటుకు శంకుస్థాపన

విశాలాంధ్ర-దుగ్గిరాల: మండల కేంద్రమైన దుగ్గిరాలలో బాలికల ఉన్నత పాఠశాలలో తాగునీరు ఏర్పాటుకు రోటరీ క్లబ్ ఆఫ్ వైకుంఠపురం తెనాలి సభ్యులు సహకారంతో ఆదివారం శంకుస్థాపన చేశారు. క్లబ్ సభ్యులు సహకారంతో మంచినీరు తాగుటకు ట్యాపులు ఏర్పాటు చేయనున్నట్లు పాఠ శాల ప్రధానోపాధ్యాయులు ఎస్.శోభాదేవి తెలిపారు.క్లబ్ గవర్నర్ డాక్టర్ రాంప్రసాద్,అసిస్టెంట్ గవర్నర్ పూర్ణ చందు,ప్రెసిడెంట్ వెంకటేశ్వరరావు శంకుస్థాపన చేశారు. దోస్త్ అధ్యక్షులు ఎం.గాంధీ, ఫిజికల్ డైరెక్టర్లు భక్తులు వెంకటేశ్వరరావు, మన్నవ ఆంతోనమ్మలు పాల్గొన్నారు.

శతాబ్ది ఉత్సవాల సంచిక ఆవిష్కరణ

విశాలాంధ్ర - వేటపాలెం : మండల పరిధిలోని బండ్ల బాపయ్య హిందూ జూనియర్ కళాశాల ఎదురుగా ఉన్న శ్రీ బాల భక్త భజన నాటక సమాజం, విద్యా గణపతి ఆలయం వారు నిర్వహిస్తున్న వినాయక చవితి ఉత్సవాలు 100 ఏళ్లను పూర్తి చేసుకున్న సందర్భంగా శనివారం రాత్రి శతాబ్ది ఉత్సవాల సంచికను ఆవిష్కరించా రు. బండ్ల బాపయ్య విద్యాసంస్థల కమిటీ అధ్య క్షులు బండ అంకయ్య, రోటరీ క్లబ్ వ్యవస్థాపక అధ్యక్షులు గొల్లపూడి సీతారాం సంచికను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా వారు మాట్లా డుతూ గత శతాబ్ద కాలంగా మహ నీయులు ఈ ఉత్సవాలకు చేయూతనందించారని, వారిలో కీర్తిశేషులు బొడ్డు చెంచునాథం, సురేంద్రనాథం ముఖ్యులు అని గుర్తుచేశారు. భరతనాట్య ప్రదర్శనలో అమెరికా విద్యార్థిని పేరిసెట్ల శివాని ఆకట్టుకోగా, డాక్టర్ సరాల శెట్టి రవికుమార్ బ్రహ్మనాయుడు ఏకపాత్రాభినయంతో ప్రేక్షకుల ను మంత్రముగ్ధులను చేశారు. గణేష్ పాత్రో రచించిన పావలా నాటిక ను జెడ్.వి. దర్శకత్వంలో ప్రదర్శించారు.ఈ సందర్భంగా కమిటీ వ్యవస్థాపక అధ్యక్షులు బొడ్డు శివప్రసాద్, కార్యదర్శి బొడ్డు వీరమల్లు, సంచిక కన్వీనర్ బట్ల మోహన్‌రావు, శ్రీ విశ్వంభరానంద గిరి స్వామి, రిటైర్డ్ ఉపాధ్యాయులు కొసనం నాగమాంబ, గుత్తి విశ్వేశ్వరరావు, శతాబ్ది ఉత్సవాల కమిటీ కన్వీనర్ బందారు మల్లికార్జున రావు, రిటైర్డ్ ప్రిన్సిపల్ సత్రం మల్లేశ్వరరావు, వంక వెంకట సుధాకర్, కోడూరు రామకృష్ణ, అర్చకులు రామారావు తదితరులు పాల్గొన్నారు.

యోగాతో సంపూర్ణ ఆరోగ్యం

విశాలాంధ్ర - బాపట్ల టౌన్ : మానవతా స్వచ్ఛంద సేవా సంస్థ, మహిళా సమైక్య సమావేశం నగరవనంలో సంస్థ చైర్మన్ డాక్టర్ బి శరత్ అధ్యక్షతన జరిగినది. ఉదయం యోగా కార్యక్రమం ద్వారా ప్రారంభమై, సాంస్కృతిక కార్యక్రమాలతో కార్యక్రమం ముగిసింది. శరత్ బోస్ యోగా కార్యక్రమాలు ప్రతి మనిషిలో శారీ రకంగా, మానసికంగా అభివృద్ధి చెందే విధంగా సహకరిస్తాయని, ప్రతిరోజు యోగా చేసి సంపూర్ణ ఆరోగ్యం పొందాలని కోరారు. పర్యావరణ పరిరక్షణలో సంస్థ అనేక కార్యక్రమాలు చేస్తున్నాయన్నారు. సంస్థ అధ్యక్షులు పంగులూరి హరిప్రసాద్ మాట్లాడుతూ ప్లాస్టిక్ రహిత సమాజం కోసం ప్రతి ఒక్కరూ కృషి చేయాలని కోరారు. సంస్థ ప్రధాన కార్యదర్శి గురజాల శ్రీనివాసరావు మాట్లాడుతూ ఫారెస్ట్ డిపార్ట్మెంట్ వారి సహకారంతో పట్టణంలో మొక్కలు నాటే కార్యక్రమం చేపడుతూ, పర్యావరణ అభివృద్ధికి కృషి చేస్తున్నామని, ఆపదల్లో ఉన్నవారికి సహకరిస్తూ ముందుకు వెళ్తున్నామని తెలిపారు. మహిళా సమాఖ్య అధ్యక్షురాలు కోలా పద్మజ మాట్లాడుతూ మహిళల స్వయం ఉపాధి అభివృద్ధికి సంస్థ ద్వారా కృషి చేస్తున్నామని, ప్రతి మహిళ సంక్షేమ కార్యక్రమాల్లో పాల్గొనాలన్నారు. ఈ కార్యక్రమంలో సంస్థ గౌరవ అధ్యక్షులు వంకాయలపాటి హరిబాబు, కోశాధికారి సిహెచ్. కేశవులు, జాయింట్ సెక్రెటరీ సూరిబాబు, ఆర్ట్స్ కాలేజీ విశ్రాంత అధ్యాపకులు జి. శాంతారామ్ , కరణం రవీంద్రబాబు, సంస్థ సభ్యులు తోట రామాంజనేయులు, కోలా సుబ్బారావు, ఎం. ప్రసన్నాంజనేయులు, సింగారావు, మంజులత, శ్రీలక్ష్మి అనంత కుమారి, మహిళా సమైక్య సభ్యులు పాల్గొన్నారు.

ఏజీపీ రామకోటయ్యకు అభినందనలు వెల్లువ

విశాలాంధ్ర - సంతమాగులూరు : అద్దంకి కోర్టు సముదాయంలో ఏజీపీగా నియమితులైన పుట్టావారిపాలెం వాసి న్యాయవాది బత్తుల రామ కోటయ్యకు అన్ని వర్గాల ప్రజల నుంచి అభినంద నలు వెల్లువెత్తుతున్నాయి. ఈమేరకు ఆదివారం పాతమాగులూరు సర్పంచ్ జిర్రా విజయబాబు, వెల్లలచెరువు నుంచి షేక్. మీరావలి, సీహెచ్. శంఖయ్య, జక్కుల సమాధానం,ఏల్చూరుకు చెంది న మాజీ ఉపసర్పంచ్ షేక్.నాగూర్‌వలి తదితరులు రామకోటయ్యను మర్యాద పూర్వకంగా కలిశారు. ఈసందర్భంగా ఏజీపీకి శాలువాలు కప్పి పుష్ప గుచ్చంతో ఘనంగా సన్మానించారు.

ద్విచక్ర వాహనం ఢీకొని వ్యక్తి మృతి



విశాలాంధ్ర-కొల్లూరు : ద్విచక్ర వాహనం ఢీకొన్న సంఘటనలో వ్యక్తి తీవ్ర గాయాల భరిన పడి చికిత్స పొందుతూ మృతి చెందిన సంఘ టన చోటుచేసుకుంది. వివరాల ప్రకారం కొల్లూ రు మండలపరిధిలోని బొద్దులూరుపాడుకు చెందిన కొల్లూరు వెంకట నరసయ్య (68) చిరు వ్యాపారం చేసుకుంటూ కుటుంబాన్ని పోషించు కుంటున్నాడు. శనివారం తన దుకాణంలోకి అవసరమైన సరకులు కొనుగోలు చేసి కొల్లూరు నుంచి తిరిగి తన ద్విచక్రవాహనంపై తిరిగి వెళుతున్న క్రమంలో తెనాలి వైపు నుంచి వస్తున్న మరో ద్విచక్ర వాహనదారుడు అతివేగంగా దూసుకువచ్చి ఢీకొట్టాడు. కొల్లూరు గాంధీనగర్‌లో నివసిస్తున్న తన కుమార్తె ఇంటికి వెళుతున్న క్రమంలో ప్రమాదం చోటుచేసుకోవడంతో స్థానికులు గమనించి అతని కుమార్తె చంద్రికకు సమాచారం అందించారు. వెంటనే ఆమె తన తండ్రిని 108 వాహనంలో తెనాలి ప్రభుత్వ వైద్యశాలకు తరలించింది. అక్కడ ప్రథమ చికిత్స అనంతరం వైద్యుల సూచనల మేరకు గుంటూరు జీజీహెచ్‌కు తీసుకువెళ్లగా ఆదివారం అర్ధరాత్రి సమయంలో పరిస్థితి విషమించడంతో మృతి చెందాడు. మృతుడు కుమార్తె మేకిదేవి చంద్రిక ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు జరుపుతున్నట్లు కొల్లూరు ఎస్ఐ జానకి అమరవర్ధన్ తెలిపారు.